




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 15 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 84 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## హైటెక్స్‌లో సినీ సందడి

అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక
తరలివచ్చిన తెలుగు తారా లోకం
అల్లు అర్జు, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత



విమాన ప్రమాద ఘటనపై

# ఐదుగురితో కమిటీ

-వివిధ రంగాల నిపుణులతో ఉన్నతస్థాయి దర్యాప్తు
-బ్లాక్‌బాక్స్ విశ్లేషించాక అసలు విషయాలు గుర్తింపు
-భవిష్యత్‌లో ప్రమాదాలు జరక్కుండా లోతుగా అధ్యయనం
-కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు




**న్యూఢిల్లీ,జూన్14:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం దిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయచర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి.. మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ బృందంలో చేరుస్తాం. శుక్రవారం సాయంత్రం ఘటనాస్థలిలో బ్లాక్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుందని అన్నారు. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో

నైరుతి మందగమనంతో

# వర్షాలు ఆలస్యం

రైతన్నన్నను కుంగదీస్తున్న వర్షాభావం
తొలకరి ఆలస్యంతో రైతుల్లో ఆందోళన



**హైదరాబాద్,జూన్14:** ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం ఉందా లేక వానాకాలమేనా అన్నట్లుగా ఉంది. రుతుపవనాలు వచ్చి పక్షం రోజులు దాటినా పూర్తిస్థాయిలో వర్షాలు కురియడం లేదు. వర్షాలు ముఖం చాటేయడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. తొలకరి రాక ఆలస్యం కావడంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్దంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. దీంతో ఆ రైతుల్లో ఆందోళన తీవ్రం అవుతోంది. గత వారంరోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే మండుటెండలు, వడగాల్పులు చూస్తుంటే మరో వారం దాకా తొలకరి చిలకరించే పరిస్థితి కానరావడం లేదు. ఇప్పటికే నైరుతి తొందరగా వచ్చింది. అయినా సకాలంలో వర్ష్షాలు కరియడం లేదు. దీంతో సాగు భూములకు నీరు లేక నెర్రెలు బారుతున్నాయి. తొలకరి వర్షాలతో

విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. వర్షాలు లేకపోవడం వల్ల మొలిచిన మొక్కలు ఒక పక్క ఎండుతుండగా, మరో పక్క సాగు భూములు నెర్రులు పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. కనీసం ఒక్క చినుకైనా గట్టిగా కురియకపోతే విత్తులు మురిగిపోవడం ఖాయంగా కనినిస్తోంది.మృగశిర కార్తె

# కల్తీ ఇంధనమే కూల్చిందా?

## తప్పు ఎక్కడ జరిగిందని వైమానిక నిపుణుల విశ్లేషణలు

**న్యూఢిల్లీ/చెన్నై, జూన్ 14:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదానికి కల్తీ ఇంధనమే కారణమా? దీనివల్లే తగినంత ఎత్తు ఎగిరేందుకు అవసరమైన శక్తి విమానానికి లభించలేదా? అంటే కొందరు విమానయాన రంగ నిపుణులు అవుననే సమాధానం ఇస్తున్నారు. నేషనల్ ఏరోస్పేస్ లేబొరేటరీస(ఎన్ఏఎల్) మాజీ డిప్యూటీ డైరెక్టర్ సాలిగ్రామ్ జే మురళీధర్ తాజాగా ఓ వార్తా సంస్థ తో మాట్లాడుతూ ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. పక్షి ఢీకొంటే రెండు ఇంజన్లు ఒకేసారి విఫలంకావడానికి అవకాశం ఉందన్న వాదనను తోసిపుచ్చారు. 'పక్షి ఢీకొంటే విద్యుత్తు సరఫరాకు ఆటంకం కలిగి నిప్పురవ్వలు, పొగ వస్తాయి. రెండు ఇంజన్లను పక్షులు ఒకేసారి ఢీకొనే అవకాశం ఉండదు. విమాన ప్రమాదానికి ఇంధన కల్తీనే ప్రధాన కారణంకావచ్చు.



జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా

# జలాల దోపిడీ

కృష్ణాజలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం
పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు
బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం
హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,జూన్14:** నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం.

# ఛత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్

## నలుగురు మావోయిస్టులు మృతి

**భోపాల్, జూన్ 14:** మధ్యప్రదేశ్ బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉండగా.. ఓ పురుషుడు ఉన్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘావర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో అటవీ ప్రాంతంలో సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి.మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య



# కల్తీ ఇంధనమే కూల్చిందా?

ఇంధనం కల్తీ అయితే రెండు ఇంజన్లపైనా ఒకే ప్రభావం పడుతుంది. దీనివల్ల వేగం తగ్గిపోయి విమానం ఎగరడానికి అవసరమైన శక్తి లభించదు. 35టన్నుల కంటే అధికంగా ఇంధనం ఉన్నందున విమానం కూలిపోయిన క్షణాల్లోనే భారీ విస్ఫోటనంతో అగ్నిగోళం ఏర్పడింది' అని మురళీధర్ వివరించారు. ఈ ఘోరానికి గల కారణాలపై నిపుణుల నుంచి సీనియర్ పైలట్ల వరకూ విభిన్న ఊహాగానాలు చేస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం విమాన ప్రమాదానికి కారణాలు ఇవీ..

ఒక ఇంజన్ వైఫల్యం, ల్యాండింగ్ గేర్ మూసుకోకపోవడం

విమానం టేకాఫ్ అయిన వెంటనే పక్షులు ఢీకొనడం లేదా అంతర్గత సమస్యలతో ఒక ఇంజన్ విఫలమై ఉంటుంది. బోయింగ్‌లోని అత్యాధునిక శ్రేణి విమానాల్లో రెండు శక్తిమంతమైన ఇంజన్లు ఉంటాయి. వీటిలో ఒకటి విఫలమైనా రెండోదాని సాయంతో విమానం పైకి ఎగురుతుంది. విమానం టేకాఫ్ అయ్యాక ల్యాండింగ్ గేర్ మూసుకుంటే విమానం పైకి ఎగరడానికి సాయపడే ఏరోడైనమిక్ ప్రవాహం ఏర్పడుతుంది. తీవ్ర ఒత్తిడితో కూడుకున్న సమయాల్లో పైలట్లు ల్యాండింగ్ గేర్‌ను పైకి ఎత్తడం మర్చిపోయే అవకాశమూ ఉంది. ఒక ఇంజన్ విఫలం కావడానికి తోడు గేర్‌ను కిందకు వదిలేయడం వల్ల విమానం ఎత్తుకు ఎగిరే సామర్థ్యం కోల్పోతుంది. భూమికి 300–400 అడుగుల ఎత్తున ఇలాంటి పరిస్థితి ఎదురైతే దాని నుంచి బయటపడటానికి పైలట్‌కు ఎక్కువ సమయం లభించదు.

రెండు ఇంజన్లు విఫలం కావడం

ఇలాంటి సందర్భాలు చాలా అరుదుగా సంభవిస్తాయి. పక్షులు ఢీకొనడం, ఇంధనం కల్తీతోపాటు సాధారణ తనిఖీల్లో గుర్తించని యాంత్రిక లోపాల కారణంగా ఈ పరిస్థితి తలెత్తడాన్ని తోసిపుచ్చలేం. ఈ సమయంలో ల్యాండింగ్ గేర్‌ను ఎత్తడానికి, గాలి వేగాన్ని నియంత్రించడానికి అవసరమైన థ్రస్ట్ (ఎగరడానికి అవసరమైన వేగం) ఉండదు. ఈ కారణంగా విమానం క్షణాల్లోనే వేగాన్ని కోల్పోవడంతో పాటు అది ఎగురుతున్న ఎత్తు నుంచి శరవేగంగా కింద కు పడిపోవడం ప్రారంభమవుతుంది.

ఫ్లాప్ కాన్ఫిగరేషన్‌లో సమస్య

సురక్షితమైన ఎత్తుకు చేరే వరకూ రెండు ఫ్లాప్‌లు (రెక్కల వెనుక భాగం) విచ్చుకొని ఉంటేనే విమానం ఎగరడానికి అవసరమైన శక్తి లభిస్తుంది. ఒకవేళ వీటిని ముం దుగానే మూసేస్తే ఆ శక్తి కూడా గణనీయంగా తగ్గిపోతుం ది. ప్రమాదం జరిగిన సమయంలో అహ్మదాబాద్‌లో గాలి సాంద్రత తక్కువగా ఉంది. విమానం గేర్ తెరుచుకొని ఉం డగానే ఫ్లాప్‌లు మూసుకుపోయాయి. దీంతో పైకెగరడానికి కావాల్సిన శక్తి సమకూరక విమానం అదుపు తప్పుతుంది.

సెన్సార్లలో లోపాలు

ఆధునిక విమానాలన్నీ ఆటోమేటెడ్ వ్యవస్థలపై ఆధారపడినవే. గాలి వేగాన్ని, యాంగిల్ ఆఫ్ అటాక్‌ను గుర్తించే సెన్సార్లు విమాన కంప్యూటర్‌కు తప్పుడు డేటాను ఇస్తే ఆటో–థ్రోటిల్ వ్యవస్థ ఇంజన్ శక్తిని ముందుగానే తగ్గించే ప్రమాదం ఉంది. ఇటువంటి తప్పుడు హెచ్చరికల కారణంగా విమానం ఎగిరే ఎత్తు తగ్గిపోతుంది. అలాగే గాలివేగాన్ని కొలిచే పిటాట్ ట్యూబ్ మూసుకోపోవడం, విమాన నియంత్రణ వ్యవస్థ విఫలంకావడం వల్ల విమానం వేగం, ఎగురుతున్న కోణం విషయంలో పైలట్లు పొరబడే అవకాశం ఉంటుంది. కాగా బ్లాక్‌బాక్స్ డేటాను విశ్లేషించాక పూర్తి స్పష్టత వస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

'బోయింగ్' నివేదికను వెంటనే విడుదల చేయాలి

అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787 విమానాలకు సంబంధించిన నిర్మాణ లోపాలపై నివేదికను వెంటనే విడుదల చేయాలని ప్రజావేగు సలేహపూర్ తరపు న్యాయవాదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ)కు లేఖ రాశారు. 'బోయింగ్ 787, 777 విమానాల్లో తీవ్రమైన నాణ్యతా లోపాలు ఉన్నాయని బోయింగ్ క్వాలిటీ ఇంజనీర్ అయిన సలేహపూర్ 2024 ప్రారంభంలో ఆరోపించారు. దీనిపై 2024 మార్చిలో దర్యాప్తు ప్రారంభించిన ఎఫ్ఏఏ ఉన్నతాధికారులు.. అదే ఏడాది డిసెంబరులో విచారణ పూర్తయిందని సమాచారం ఇచ్చారు. తమ దర్యాప్తునకు సంబంధించిన నివేదికను త్వరలోనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ ఆ నివేదిక వెలుగు చూడలేదు' అని ఆ లేఖలో పేర్కొన్నారు. తక్షణమే ఆ నివేదికను విడుదల చేయాలని కోరారు. దీనిపై ఎఫ్ఏఏ స్పందించాల్సి ఉంది.

# నైతరుతి మందగమనంతో వర్షాలు ఆలస్యం

ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. ఓ వైపు వ్యవసాయాధికారులు హెచ్చరిస్తున్నా వినలేదు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవుతున్న తరుణంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆకాశం వైపు ఆందోళనతో చూస్తున్నారు. ఇక మొలచిన మొక్కలను బతికించుకొనేందుకు రైతులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. వర్షాధారంపైనే ఆధారపడిన రైతులు అష్టకష్టాలు పడుతన్నారు. ఖరీఫ్ ప్రారంభంలోనే అన్నదాతలకు కష్టాలు వెంటాడుతుండటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. ఈసారి వర్షాలు ఆలస్యం కావడంతో ఎప్పుడు పడతాయోనని వాపోతున్నారు. నైరుతి రుతుపవనాలు మే నెలాఖరుకే రాష్ట్రాన్ని తాకాయి. రెండు రోజుల్లో తెలంగాణలోని మరికొన్ని జిల్లాలకు, ఆ తర్వాతి రెండు రోజుల్లో రాష్ట్రమంతా విస్తరిస్తాయని వెల్లడించింది. వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కాస్త తగ్గాయి. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల రాకతో పలు జిల్లాల్లో వానలు పడ్డాయి. ఉరుములు, మెరుపుతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# విమాన ప్రమాద ఘటనపై ఐదుగురితో కమిటీ

ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయ్యాక తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. విమాన ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గడిచిన రెండు రోజులు భారంగా గడిచిందని.. ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఆ కుటు–ంబం అనుభవించే బాధ తనకు ప్రత్యేకంగా తెలుసన్నారు. విమాన ప్రమాదం జరిగిన వెంటనే నేను సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాం. ప్రమాదం స్థలాన్ని పరిశీలించాను. గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. పౌర విమానయాన శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడికల్, ఫోరెన్సిక్, టీమ్‌లతో పాటు ఐదుగురితో ఏఐబీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బ్లాక్ బాక్స్‌ను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామని... అందులో ఉన్న సమాచారం కీలకంగా మారనుందని తెలిపారు. బ్లాక్ బాక్స్‌లో ఉన్న సమాచారం రానున్న రోజుల్లో కీలకమని చెప్పుకొచ్చారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి చైర్మన్ నేతృత్వంలో కమిటీ– వేసినట్లు– తెలిపారు. హోంశాఖ కార్యదర్శి, సివిల్ ఏవియేషన్ సెక్రటరీ, గుజరాత్ అధికారులు, పోలీసు కమిషనర్ అహ్మదాబాద్, స్పెషల్ డైరెక్టర్ ఐబీని ఈ కమిటీలో నియమించినట్లు చెప్పారు. విమానాశ్రయం నుంచి 2 కి.మీ దూరం వెళ్లిన తర్వాత.. 650 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం కూలిపోయినట్లు– పౌరవిమానయాన శాఖ కార్యదర్శి తెలిపారు. అహ్మదాబాద్ ఏటీసీకి పైలట్ మేడే కాల్ ఇచ్చారు. విమాన సిబ్బందిని ఏటీసీ సంప్రదించినా స్పందన రాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయబృందాలు ఘటనాస్థలికి చేరాయి. రెండు గంటల్లో ఉన్నతాధికారుల బృందమంతా ఘటనాస్థలికి చేరుకుంది. గుజరాత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించింది.సాయంత్రం 6 గంటలయ్యేసరికి అగ్నిమాపక శాఖ మంటలార్పేసింది. ఎస్‌వోపీ ప్రకారం.. తక్షణమే విచారణకు ఆదేశాలు ఇచ్చాం అని ఆయన వివరించారు. అహ్మదాబాద్‌లో ఈనెల 12న జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటన యవత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 241 మంది ప్రాణాలు కోల్పోగా.. ఒక్కరు మాత్రం మృత్యుంజయుడిగా నిలిచాడు.

# హైటెక్స్‌లో సినీ సందడి

హైదరాబాద్,జూన్14: తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు– పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు–లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.

## జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా

# జలాల దోపిడీ

హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మీరెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు– పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

# ఛత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్

పలుమార్లు జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు హతమయ్యారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టుకోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి ప్రవేశించారంటూ నిఘావర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి.మార్చి, 2026 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే వారి నిర్మూలనకు కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని, ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోలు చేసిన విన్నపాన్ని అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

## జి–7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూన్14: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు మూడు దేశాల పర్యటనకు వెళున్నారు. ఈనెల 15–16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16–17 తేదీల్లో కెనడాలోని జీ–7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడించింది. ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15–16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య దౌపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16–17 తేదీల్లో జరిగే జీ–7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ–7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు. ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

## కాళేశ్వరం ఓ పనికిరాని ప్రాజెక్ట్

**దానికోసం డబ్బులు వృధా చేయరాదు**

**అన్నీ తానే అన్న కెసిఆర్ ఇప్పుడు కేబినేట్ అంటున్నారు**

**విమర్శలు గుప్పించిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని**

హన్మకొండ,జూన్14: ప్రజాధనాన్ని ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, దాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. కూనంనేని మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరానికి అన్నీ తానే అన్న మాజీ సిఎం కెసిఆర్ ఇప్పుడు సంబంధం లేదంటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నిర్మించాక ఒక్క ఎకరాకు అదనంగా నీళ్లు ఇవ్వలేదని, ఎల్లంపల్లి ద్వారానే పంటలకు నీళ్లు అందుతున్నాయని తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సూచించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు ఇప్పుడు నోరు మూసుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు తనకు సంబంధం లేదని ఎందుకు అంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. మహారాష్ట్ర పర్మిషన్ ఇవ్వలేదని మాజీ మంత్రి హరీష్‌రావు అంటున్నారని చెప్పారు. గతంలో 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని తాము డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని స్పష్టం చేశారు కూనంనేని సాంబశివరావు. కేందప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మృతదేహాలను చూసి కూడా కేంద్రం భయపడుతోందని, మృతదేహాన్ని అప్పగించకపోవడం దారుణమని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఎపిసోడ్ ఇప్పుడు రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు దారితీసింది. తాజాగాకూనంనేని సాంబశివరావు షాకింగ్ కామెంట్స్
చేశారు. కవిత ప్రకటనతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందం బయటపడిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల స్థితిగతులు ఎలా ఉన్నాయో.. తెలంగాణలో కవిత పరిస్థితి కూడా అలాగే ఉందని ఆయన విమర్శించారు. పేదలు లేని దేశంగా ఇండియాని చూపాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. నెలకు రూ.8 వేల ఆదాయం ఉంటే ధనికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. పేదలను మోదీ ప్రభుత్వం దగా చేస్తోందని ఫైర్ అయ్యారు. నెలకు రూ. 20వేల ఆదాయం ఉన్నా కూడా పేదవారిగానే పరిగణించాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

# విమానయాన రంగం పురోగమించాలి !

అహ్మదాబాద్ విమాన దుర్ఘటన నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ప్రధానంగా సాంకేతికంగా మరింత నైపుణ్య సాధించాలి. విమానయాన రంగంలో నైపుణ్యాలకు పెద్దపీట వేయాలి. విమనాలు బయలుదేరే ముందు కనీసం దాని సామర్థ్యం, లోపాలను పరిశీలించి ఓకే చేసిన తరవాతనే ప్రయాణానికి అనుమతి ఇవ్వాలి. ఇప్పటి వరకు అలాగే జరుగుతున్నా తాజా ఘటనతో లోపాలను వెలికి తీయాలి. అలాగే ఎయిరిండియా విమానం కూలడానికి రెండు ఇంజిన్లు ఫెయిల్ అయ్యాయని అంటున్నారు. అది ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిందని అంటున్నారు. అలాంటప్పుడు ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై లోతుగా విశ్లేషణ చేయాలి. ఇకపోతే విమానయానరంగ నిపుణులను తయారు చేసుకునే అవసరం ఇప్పుడు వచ్చింది. ఈ రంగంలో ఇంజనీర్లయిన నిపుణుల కొరత ఉన్నట్లు తెలుస్తోంది. 146 కోట్లు ఉన్న దేశ జనాభాకు తగ్గట్లుగా ఇప్పటికీ విమానాలు లేవు. ఉన్నకొద్ది విమానాలు సామాన్యుల అవసరానికి అనుగుణంగా లేవు. ఇంకా విమానాశ్రయాలు నిర్మించాల్సి ఉంది. స్పీడ్ యుగంలో ప్రజలకు విమానయాన ప్రయాణం అందుబాటులోకి రావాలి. నాణ్యమైన సేవలు అందించేలా ఈ రంగాన్ని తీర్చిదిద్దాలి. ఇవన్నీ తర్కిస్తూ...తాజా ప్రమాద ఘటనపై విశ్లేషణ చేయాలి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలి. ఈ ఘటన ఎందుకిలా జరిగిందో లోతుగా అధ్యయనం చేయాలి. నిజానికి అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన ఒళ్ళు జలదరింపచేస్తోంది. ఆ పెనువిషాదం గుండెలను పిండేస్తున్నది. వందల కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఎందరో కలలను చిదిమేసింది. ఎయిరిండియా తప్పిదానికి వందలాది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. అలవోకగా సముద్రాలను అధిగమించి, సునాయాసంగా వేలాదికిలోమీటర్లు దూసుకుపోవాల్సిన ఈ విమానం నేలకూలడంతో బతుకులు ఛిద్రం అయ్యాయి. నిత్యం వదదలాది విమానాలు క్షేమంగా గమ్యం చేరుస్తున్నాయి. వేలాది మంది తమ గమ్యాన్ని చేరుకుంటున్నారు. ఇలా ఎన్నో కలలతో తమ గమ్యానికి చేరుకుంటామన్న వారి జీవితాలు బుగ్గిగా మారాయి. ఎన్నో ఆశలు, ఆశయాలతో బయలుదేరిన వారంతా అర్థంతరంగా జీవితం చాలించారు. ఇందులో మరో విషాదమేమంటే ఏమీ తెలియని వైద్యవిద్యార్థులు భోజనానికి కూర్చున్న సమయంలో అనుకోని ప్రమాదం పిడుగులా దూసుకువచ్చిపడింది. దీంతో దాదాపు 33మంది మృతి చెందారని అంటున్నారు. నిజంగా వీరికోసం ఎందరో తల్లదండ్రులు కలలుకన్నారు. ఈ ప్రమాంతో ఇప్పటి వరకు 274మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు ఇంకా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరంతా అతివిషాదంగా తమ జీవితాన్ని ముగించాల్సివచ్చింది. మహాశక్తిమంతమైన ఇంజన్లు కలిగిన , అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉన్న టాటాలు నడుపుతున్న విమానం లండన్‌లో నిక్షేపంగా దిగడానికి బదులు వందల అడుగులు లేవకుండానే కూలిన ఘటన మనకు గుణపాఠం కావాలి. మొత్తం విమానయాన రంగాన్ని ఆత్మపరిశీలనచేసుకోవాలి. విమనాల ఉత్పత్తి మొదలు సాంకేతకిత వరకు అన్నీ సమగ్ర అధ్యయనం చేయాలి. మాటలకు అందని మహావిషాదం ఇది. పట్టుమని తొమ్మిదివందల అడుగులు కూడా లేవలేక విమానం కుప్పకూలింది. విమాన ప్రమాదాల్లో సగానికి పైగా టేకాఫ్, లాండింగ్ సందర్భాల్లోనే జరుగుతాయి. తొలుత పక్షి ఢీకొన్నదేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. టేకాఫ్ సక్రమంగా జరగలేదని, అందుకు తగినంత శక్తి సమకూరలేదని అర్థమవుతూనే ఉంది. ట్యాంక్ నిండా ఇంధనం ఉన్నా, సరఫరా వ్యవస్థల్లో లోపం ఉంటే, ఇంధనం సరిగా చేరక ఇంజన్ విఫలమవుతుంది. ఇంజన్ మీద అత్యంత భారం పడే టేకాఫ్ సందర్భం పైలట్ల నైపుణ్యానికీ, అనుభవానికీ కూడా ఓ విషమపరీక్ష. నిండుగా ఉన్న
ఇంధనం నిక్షేపంగా గమ్యానికి చేర్చాల్సింది పోయి విమానం మొత్తం క్షణాల్లో భగ్గున మండేలా తోడ్పడింది. ఆ విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్ మీద పడి, అనేక మంది ప్రాణాలు తీసింది. సమగ్ర పరీక్షలు చేయనిదే, ప్రయాణానికి నూరుశాతం అర్హమైనదని నిర్ధారణ కానిదే ఏ విమానమూ గాలిలోకి ఎగరదు. అత్యంత అనుభవజ్ఞులైన పైలట్, కోపైలట్‌కు ఏ మాత్రం అనుమానం కలిగినా ఈ ప్రయాణానికి అంగీకరించేవారే కాదు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగిన తరువాత, మొత్తంగా బోయింగ్‌మీద, ప్రత్యేకించి ఈ తరహా విమానాలమీద అనుమానాలు ప్రచారంలోకి రావడం సహజం. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈ విమానాలు నిక్షేపంగా తిరుగుతున్నాయి. ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన సందర్భంలో టాటా సంస్థకు సంక్రమించిన విమానాల్లో కొన్నింటికి కాలం చెల్లడంతో వాటి ఆధునికీకరణ కూడా సాగుతోందని అంటారు. గత నెలలోనే నాలుగు వందల మిలియన్ డాలర్ల వ్యయంతో అది మలిదశ కార్యక్రమానికి నడుంబిగించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన విమానాల సంపూర్ణ ప్రక్షాళనకు సిద్ధపడక తప్పదు. విమానాల ఆధునికీకరణకు సంబంధించి దేశీయ విమానయాన సంస్థలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకొని వాటి తరఫున విదేశాలతో వ్యవహరించడం అవసరం. సాంకేతిక వైఫల్యాల నుంచి మానవ నిర్లక్ష్యం వరకూ ఈ ప్రమాదానికి దోహదం చేసిన అంశాలన్నింటినీ నిక్కచ్చిగా గుర్తించి, కఠినమైన చర్యలను చేపట్టడంతో పాటు, సరైన పరిష్కారాలను సాధించడం అవసరం. దేశీయంగా విమాన సాంకేతికతను బలోపేతం చేసుకోవాల్సిన అసవరం కూడా ఏర్పడింది. మనదశంలో ఐఐటిలు మొదలు అనేక ఇంజనీరింగ్ కాలజీల్లో చదువుతున్న లక్షల మంది యువ విద్యార్థుల్లో విమానరంగ విద్యపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అలాంటి కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ రకంగా విద్యకు, ఉపాధికి లంకె వేసి దేశీయంగా విమానయాన రంగాన్ని బలోపేతం చేయాలి. మరిన్ని విమానాశ్రయాలను నిర్మించాలి. ప్రమాదాలపై తక్షణం అధ్యయనం చేయాలి. వాటిని ఆచరించి ముమ్మందు అలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే మనం సమర్థంగా ముందుకు సాగగలం.



# వికసిత్ భారత లక్ష్యంగా బీజేపీ పని చేస్తుంది



## బీజేపీ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి కుమార్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -14(అక్షరం న్యూస్ )**

వికసిత్ భారత లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని,సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్.. సబ్ కా ప్రయత్న్.. సబ్ కా విశ్యావాస్ అనే మంత్రంతో ప్రతి పౌరుడిని అభివృద్ధి బాటలోకి తీసుకవచ్చిన ఘనత దేశ ప్రధాని నరేంద్రమోది అని ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ అన్నారు. శనివారం

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో భాజాప ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల నాయకులు మాట్లాడారు... గడిచిన 11 సంవత్సరాలలో నరేంద్రమోది నాయకత్వంలో దేశం అనేక సంక్షేమం, అభివృద్ధి మార్గంలో నడిచిందన్నారు. దేశం మొత్తం విక్సిత్ భారత్ లక్ష్యాన్ని చేరే దిశగా ఏకతాటిపై ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. నూతన, స్వయంపూర్ణ, సురక్షిత, సాధికార, అభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించడంలో మనందరిలో దృడమైన సంకల్పం ఉందన్నారు. ఇది ప్రధాని మోదీ కలమాత్రమే కాదు, 140 కోట్ల భారతీయుల ఆశయంగా మారిందని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఎలాంటి అవి నీతికి తావివ్వకుండా అభివృద్దే లక్ష్యంగా కేంద్ర సర్కార్ ముందుకు సాగుతుందని వెల్లడించారు. సంక్షేమం తో పాటు దేశ రక్షణ, తీవ్రవాదుల ఏరివేతతో ప్రపంచ దేశంలోనే భలమైన శక్తిగా భారత్ ను మోదీగారు తీర్చిదిద్దుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో భాజాప అధికారం దక్కించుకోవడంతో పాటు, కేంద్రంలో కమలం మరోమారు అధికారంలోకి రాబోతుందని వెల్లడించారు. అనేక పథకాలను ప్రతి పేదవాడికి చేరే విధంగా కృషి చేస్తున్న ప్రధాని మోదీకి ప్రతి ఒక్కరం అండగా ఉంటూ దేశాన్ని మరింత అభివృద్ధి బాటలో నాడిపించుకుందామని నాయకులు వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మేరుగు అంజాగౌడ్, పట్టణాధ్యక్షులు మెంగని మహేందర్, మండలా ఉపాధ్యక్షులు ఏదునూరి గోపి, గుండవెనీ తిరుపతి,జిలెళ్ళ మల్లేశం నాయకులు వరి వెంకటేశ్, చిట్నేని శ్రీనివాస్ రావు, పప్పుల శ్రీకాంత్, తాండ్ర రామ్ గోపాల్ కోల క్రిష్ణ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, చీకోటి మహేశ్, బాల్ రెడ్డి , భగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ కక్ష సాధింపుతోనే కేటీఆర్ కు నోటీసులు..

## కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్.

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-14(అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం నోటికివచ్చిన హామీలన్నీ ఇచ్చి ప్రజలను నమ్మబలికి గద్దెనెక్కిన తర్వాత, పాలన చేతగాక తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న తీరును ప్రజలల్లో ఎండగడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ (భారాస)మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామ రావు ( కేటీఆర్) పైన కక్షసాధింపు చర్యగా రేవంత్ రెడ్డి చేతిలో కీలుబొమ్మలగా పనిచేస్తున్న ఏసీబీ(అనిశా) మరోసారి నోటీసులు ఇచ్చిందని ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపే నని. కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ విమర్శించారు

శనివారం ముస్తాబాద్ మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి ని మళ్ళించేందుకు రేవంత్ రెడ్డి ధర్యాప్తు సంస్థల ను దూర్వినియోగం చేస్తున్నారడానికి తాజా నోటీసు లే నిదర్శనం అన్నారు

ఫార్ములా ఈ-కార్ రేస్ నోటీసులపై స్పందించిన కేటీఆర్ తను లైవ్ డిటెక్టర్ పరీక్షలకు సిద్ధంగా ఉన్నాననితెలిపారని, ఓటుకు నోటు అంశంలో రేవంత్ రెడ్డి కేసు కూడా ఏసీబీ దగ్గర విచారణలో ఉన్నందున లైవ్ డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ సిద్ధంగా ఉండాలన్న సవాళును స్వీకరించి రేవంత్ రెడ్డి దమ్ముంటే పరీక్షలకు రావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అసమర్ధన పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అందినకాడికి దండుకొని పక్కకు జరగాలని రేవంత్ రెడ్డి, తన ప్రభుత్వం చూస్తున్నట్టుగా అనిపిస్తుందని, ఏద్దేవా చేశారు



మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం" అని వారు పేర్కొన్నారు., తెలంగాణ ప్రజలంతా కూడా జాగృతులు కావాలని కోరారు

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరు దిలీప్, సీనియర్ నాయకులు ఎండి.జహంగీర్, కేటీఆర్ సేన సోషల్ మీడియా ఇంచార్జ్ నరేంద్ర చారి, కేటీఆర్ సేన ఎల్లారెడ్డిపేట ఇన్చార్జ్ సాకీర్, మండల ప్రధాన కార్యదర్శి మనీష్, సురేష్, శేఖర్ చారి, రాజు, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్మిక ఉపాధి మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ కు ఎన్ టి పి సి ఏరియాలో ఘన స్వాగతం







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కొత్తగా మంత్రివర్గంలో పదవి బాధ్యతలు స్వీకరించిన చెన్నూరు ఎమ్మెల్యే రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ చెన్నూరు వెళ్తున్న సందర్భంగా శనివార హృదయం ఎన్టిపిసి లో ఘన స్వాగతం లభించింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబర్ సలీం పాషా గుమ్మడి కుమారస్వామి ఆధ్వర్యంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. పూలమాలలు వేశారు గజమాలతో సత్కరించారు అనంతరం వివేక్ ఎక్స్రైజ్ క్రాస్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ వెంకటేశ్వర్లు దుబాసి మల్లేష్ మల్లికార్జున్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

కనిపించని ఎమ్మెల్యే వర్గీయులు

కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెళ్తున్న సందర్భంగా గోదావరిఖని మీదుగా శనివారం ఉదయం వెళు తున్న సందర్భంగా రామగుండం శాసనసభ్యులు అతని అనుచర వర్గం ఎవరు కనిపించలేదు. రాష్ట్ర మంత్రులు వస్తున్న సందర్భంగా ఆయన నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలుసుకుంటూ ఉంటారు. కానీ రామగుండంలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఇదిలా ఉంటే ఆదివారం గోదావరిఖనిలోని వస్తున్న మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కు స్వాగతం పలికేందుకు ఎమ్మెల్యే వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. దీంతో ఇక్కడ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు ఉన్నట్టు స్పష్టమవుతుంది.

# సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయమని అడుగుతున్నందుకే కేటీఆర్‌కు ఏసీబీ నోటీసుల

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 /వైరా (అక్షరంన్యూస్)



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు

420 హామీలను అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అడుగుతూ, ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో మరోసారి ఏసీబీ నోటీసులు ఇవ్వడం చాలా దుర్మార్గమని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. పరిపాలన చేతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరల్చడం

కోసం డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టే విధంగా అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఎంతో అద్భుతంగా హైదరాబాద్ నగరంలో ఫార్ములా

ఈ కార్ రేస్ నిర్వహించడం జరిగిందని, కానీ రేవంత్ రెడ్డి సర్కార్ కక్షసాధింపు చర్యలు చేపడుతూ ఏదోరకంగా కేటీఆర్ ను కేసులో ఇరికించాలని, ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నాడని, ఇలాంటి బెదిరింపు ధోరణులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. అభివృద్ధి చేసింది ఎవరో అవినీతి చేస్తున్నది ఎవరో తప్పకుండా వాస్తవాలు త్వరలో బయటికి వస్తాయని గిరిబాబు అన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగిలి వ్యక్తి మృతి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-14(అక్షరం న్యూస్)**



విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో జరిగింది.తల్లి దూరమైన బిడ్డలకు ఎలాంటి లోటు రా నివకుండా తండ్రి అన్ని తానయ్యాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో పిల్లలు అనాధాలయ్యారు స్థానిక

. ఎస్ ఐ గణేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని తెర్లు మద్ది గ్రామానికి చెందిన బైతి రాజయ్య తన ఇంటిలో నీటి తో కడుగుతుండగా ఇంట్లో కి వచ్చే సర్వీస్ వైరు వరండాలో పడడంతో ప్రక్కకు జరుపుతున్న క్రమంలో ప్రమాద వసత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడే పడిపోయాడని తెలిపారు. వెంటనే స్థానిక ఆసుపత్రి కి తరలిస్తుండగా. మార్గమధ్యంలో మృతి చెందాడని తెలిపారు మృతుల కూతురు బైతి శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. మృతుని భార్య మంజుల పది సంవత్సరాల క్రితం మృతి చెందింది.కష్టపడి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న రాజయ్య ఆకస్మాత్తుగా మరణించడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.మృతునికి ఇద్దరు కూతుర్లు, ఒక కొడుకు సంతానం కలరని తెలిపారు

# స్టేట్ లెవెల్ క్రీడల్లో లో ప్రతిభ కనబర్చిన రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు



**చొప్పదండి/ కరీంనగర్, జూన్ 14 (అక్షరం న్యూస్)**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని రుక్మాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి అజయ్ ఇటీవల ఫైన్ ఆర్ట్స్ స్కూల్, ఘట్కేసర్, హైదరాబాద్ లో జరిగిన వేదిక్ మాథ్స్ అండ్ కార్టూన్ మేకింగ్ లో బెస్ట్ పెర్ఫార్మర్ ట్రోఫీ గెలుచుకున్నాడు. ఇంకో విద్యార్థి నరేష్,ఇంటర్ ద్వితీయ జూనియర్స్ స్టేట్ లెవెల్ బాక్సింగ్ టోర్నమెంట్ ఇటీవల నిజామాబాద్ లో జరిగింది. దీనిలో ఇతను బెస్ట్ అప్ కమింగ్ బాక్సర్ ట్రోఫీ అందుకున్నాడు. ఇంకో విద్యార్థి దుర్గారాజ్, తొమ్మిదవ తరగతి తెలంగాణ రాష్ట్ర జూనియర్ హాకీ టోర్నమెంట్ అదిలాబాద్ లో ఈ నెల 10 నుండి 12 వరకు జరిగిన పోటీలలో రాణించినందుకు ప్రత్యేక బహుమతి అందుకొన్నాడు. ట్రోఫీలు గెల్చుకొన్న విద్యార్థులను, పీడీ పీ ఇనాక్ ని ప్రిన్సిపాల్ జి. కాళహస్తి అభినందించారు.

# మున్నూరు కాపు కుల కార్పొరేషన్ కోసం కృషి చేస్తా...

## రేణుక చౌదరికి రుణపడి ఉంటా... మున్నూరు కాపుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం సభలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ 14 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు నందు రేచర్ల బజార్ వద్ద ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కుల సన్మాన కార్యక్రమం ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావు కి ఘనంగా నిర్వహించడం జరిగింది. పిసిసి ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రంలో కాపు కులస్తులకు

ఒకే ఒక్క పదవి లభించిందని అదృష్టం నాకు దొక్కటం కోసం ప్రయత్నం చేసిన కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు కట్ల రంగారావు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి కూడా తనకు ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ, ప్రభుత్వ పెద్దలు మరియు కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుక చౌదరి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని కట్ల రంగారావు సన్మాన కార్యక్రమం సభలో పేర్కొన్నారు. తన రాజకీయ జీవితం 35 సంవత్సరములో నేను ఏ హోదాలో పనిచేసిన మున్నూరు కాపులు నా రాజకీయ జీవిత ఎదుగుదల్లో ఎంతో కృషి చేశారని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మున్నూరు కాపులకు కూడా టికెట్లు దక్కే విధంగా కృషి చేస్తానని



ఈ సందర్భంగా ఆయన వారికి మాటిచ్చారు. సన్మాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ సోదరీ సోదరీమణులు పాల్గొన్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్. ముల్లపాటి సీతారాములు, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రాముడు, కట్ల నాగరాజు, కామిశెట్టి రవికుమార్, కట్ల సంతోష్, దాసరాజు కుటుంబరావు, య న్నం.నాగేందర్రావు, రేచర్ల పుల్లయ్య,వీరంశెట్టి సీతారాములు, మూల దుర్గాప్రసాద్, ముదిగొండ మహేష్, ఆది శ్రీకాంత్, అక్కిశెట్టి రవితేజ, మట్టపల్లి సైదులు, దండ్యాల నరసింహారావు, రేచర్ల అసత్యం, రేచర్ల వెంకటేష్, పుప్పాల.అనంతరామయ్య, పుప్పాల సైదులు, పాలెపు సైదులు, రేచర్ల ప్రభాకర్, రేచర్ల రాము, శీలం ప్రభాకర్, కంభం పాటి. సత్యనారాయణ, రేచర్ల కారు విశ్వనాథం, రేచర్ల సైదులు, రేచర్ల చిన్న విశ్వనాథం, ఆర్ వి, రేచర్ల జనార్ధన్, నవీన్, రేచర్ల వెంకటేశ్వర్లు, కరెంటు రామారావు, పెద్ద ఎత్తున మున్నూరు కాపు మహిళలు పాల్గొన్నారు.



# సామ్రాజ్య వాద తిరుగుబాటు విప్లవ స్వప్నం...చేగువేరా..

## ఏఐఎస్ఎఫ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ 14 (అక్షరంన్యూస్)

ఖమ్మం: సామ్రాజ్య వాద తిరుగుబాటు విప్లవ స్వప్నం కామ్రేడ్ చేగువేరా అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య( ఏఐఎస్ఎఫ్ ) జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ అన్నారు.స్థానిక ఖమ్మం శనివారం నాడు ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గిరి ప్రసాద్ భవన్ లో చేగువేరా 97వ జయంతి సందర్భంగా చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ ఆయా దేశాల్లో అణిచివేత పై గెరిల్లా పోరాటాలు నడిపి స్వాతంత్ర్య ఫలాలు అందించిన ప్రపంచ విప్లవ వీరుడు చేగువేర అన్నారు.చేగువేరా ఆశయం, పోరాటం నేటికి సజీవమైనదని,అయన త్యాగం అజరామరమైనదని అన్నారు.ఎక్కడ అసమానత అణిచివేత మొదలైన,అక్కడ చేగువేరా రగిలించిన విప్లవ చైతన్యం ఎత్తిన ప్రతి పిడికిలిలో రగులుతూ జ్వలిస్తూనే ఉంటుందన్నారు.అర్జెంటీనా లో జన్మించి, క్యూబా విప్లవ సాధనలో నిలిచి, బొలీవియా విప్లవ సాధనలో 39 ఏళ్ల వయసులో అమరుడైన చేగువేరా చిరస్మరణీయుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. 1928 జూన్ 14న అర్జెంటీనా దేశంలోని రొసారియా పట్టణంలో జన్మించి బ్యూనాస్ ఎయిర్స్ యూనివర్సిటీలో మెడిసిన్ పూర్తిచేసిన అనతికాలంలోనే లాటిన్ అమెరికా తిరిగి అక్కడున్న ప్రజలందరి బతుకులు మార్చడంకోసం ఏ వైద్యం చేయగలం, ఏ మెడిసిన్ ఇవ్వగలం అంటూ మదనపడుతున్న సమయంలోనే 1955 మెక్సికోలో క్యూబా ప్రవాస విప్లవకారుడు ఫైడల్‌కాస్ట్రోతో పరిచయం ఏర్పడింది. క్యూబా విప్లవంలో డాక్టర్‌గా చేరాడు. దోపిడీకి గురవుతున్న ప్రజలకు విప్లవాత్మక మెడిసిన్ అవసరమని భావించి విప్లవకారుడిగా పరిణితి చెంది విప్లవ గెరిల్లా దళానికి నాయకుడయ్యాడు. క్యూబా స్వాతంత్ర్యం కోసం అస్తమా వ్యాధిని సైతం లెక్కచేయకుండా చే నిజమైన గెరిల్లా నాయకుడయ్యాడు.

1959లో ఆవిష్కృతమైన స్వాతంత్ర్య క్యూబాలో చేగువేరా పరిశ్రమల మంత్రిగా, జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా, ప్రణాళిక సంఘం అధ్యక్షుడిగా,

రక్షణ కేంద్రాల అధిపతిగా, ఆర్థిక, మైత్రీ బృందాల సభ్యులుగా ఎన్నో బాధ్యతలు తన 39 ఏండ్ల ప్రాయంలోనే నిర్వహించాడు. అయితే తన కాలం కంటే ముందున్నవారు దార్శనికులు, అందరి అభిమానాన్నీ చూరగొన్నవారు అగ్రనాయకులు, సవాళ్లు సమరాల్లో ముందున్నవాళ్ళు సాహసికులు అంటారు. ఈ మూడింటికీ చేగువేరా అచ్చుగుద్దినట్టు సరిపోతాడు. అని పేర్కొన్నారు అయినప్పటికీ నిరంతర సాహసికుడిగానే వెలుగొందుతుంటాడని అనడంలో ఎటువంటి సందేహం లేదు. అన్నారు ఎందుకంటే ఎన్ని పదవులున్నప్పటికీ అన్నింటినీ వదిలేసి తను అత్యంత ఇష్టపడే స్నేహితుడు కాస్ట్రో, క్యూబా ప్రజలకూ 1965లో వీడ్కోలు పలికి ఎన్నో దేశాలు తిరిగాడు. సైనిక ప్రభుత్వం చేత ఎంతో ఘోరంగా పీడింపబడుతున్న బొలీవియా దేశ ప్రజలను విముక్తం చేసే బాధ్యతను భుజానికేసుకుని కమ్యూనిస్టు గెరిల్లా దళాన్ని స్వయంగా తయారు చేసుకుని విప్లవోద్యమాన్ని నిర్మించి నాయకత్వం వహించాడు. తన విప్లవ గెరిల్లా మేధస్సుతో పరిమితమైన యాభైమంది గెరిల్లాలతో 1800మంది కల్గిన బొలీవియా నియంత సైన్యాలను గడగడలాడించాడు. ఆ క్రమంలోనే దుర్మార్గమైన అమెరికా సిఐఎ ఆయుధ సంపత్తంతా రంగంలోకి దిగి 1967 అక్టోబర్ 9న బొలీవియా పర్వతశ్రేణుల్లో నుంచి చేగువేరా పయనమై.. చే ప్రపంచమంతా విప్లవోద్యమాన్ని నిర్మించాలన్న ఆయన ఆలోచనను తట్టుకోలేక అమెరికా సామ్రాజ్యవాదులు కుట్రపన్ని చే ను అంతమొందించారు. అయినా అమెరికాకు ఆశాభంగం తప్పలేదు. తత్ఫలితంగానే చేగువేరా నేల నలుదిక్కులా పయనించాడు. ప్రజల నరాల్లో చైతన్యమై ప్రవహించాడు. రగిలే అగ్నికణమయ్యాడు. చేగువేరా జీవిత చరిత్ర వందభాషల్లోకి అనువాదమైంది.

లాటిన్ అమెరికా నుంచి యూరప్ ఖండం వరకు, ఆసియా ఖండం నుంచి ఆఫ్రికా ఖండం వరకు జరిగే ప్రతీ ఉద్యమ చిహ్నం ,చే రూపమే అన్నారు చేగువేరా స్ఫూర్తితో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో పయనించాలని రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఎస్ కె సైదా శంకర్రావు శంకర్ మహేష్ గోపి రాకేష్ ప్రతాప్ పవన్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు..

# కష్టాల నుంచి విముక్తి కలిగించేది మార్క్సిజం మాత్రమే...




## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు,

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ 14 /తల్లాడ (అక్షరంన్యూస్)

కష్టాల నుంచి విముక్తి కలిగించేది మార్క్సిజం మాత్రమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు, శనివారం తల్లాడ మండల పరిధిలోని కురనవల్లి ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించి మాట్లాడుతూ, కార్మిక వర్గ దృక్పథంతో సిపిఎం పనిచేస్తుందన్నారు మార్క్సిజం లేని నిజం సిద్ధాంతాలతో సిపిఎం పనిచేస్తుందని ప్రపంచవ్యాప్తంగా చైనా సోషలిస్ట్ వ్యవస్థ బలమైన ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందిందన్నారు, సిపిఎం శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజలతో నిత్యం సంబంధాలతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు కమ్యూనిస్టు కార్యకర్తలు నీళ్లల్లో చేపల ప్రజలతో నిత్యం కలిసి ఉండాలన్నారు జనతా ప్రజాస్వామ్యక విప్లవం సాధించడానికి సిపిఎం శ్రేణులు పనిచేయాలన్నారు క్షేత్రస్థాయిలో శాఖ పార్టీకి గుండెకాయ లాంటిది అన్నారు పోరాటాలు చేయకుండా ఏమి సాధించలేం అన్నారు వర్గ పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం అవుతాయని తెలిపారు బిజెపి మతతత్వ విధానాలను ఎదుర్కొనేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా పని చేయాలన్నారు. శాఖ అనేది ప్రాథమిక పాఠశాల లాంటిది అన్నారు అది బలంగా ఉంటేనే పార్టీ బలంగా తయారవుతుంది అన్నారు. ప్రజా సంఘాలను బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజాపునాధిని పెంచుకోవాలన్నారు, కేంద్ర ప్రభుత్వం మతతత్వ పోకడలతో అబ్బం గడుపుకోవాలని చూస్తుందని దానిని నిలువరించాల్సిన అవసరం ఉందన్నారు, హామీలతో పాలకులు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసిన పాలకుల మెడలు వచ్చేందుకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు ఆందోళన లకుసిద్ధం కావాలన్నారు, పార్టీ కార్యకర్తలు ఒక మిలిటెంట్ కార్యకర్తగా పనిచేయాలన్నారు , ప్రిన్సిపాల్ గా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి వ్యవహరించారు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు చలమాల విటల్ మారంపూడి పాండురంగారావు అయినాల రామలింగేశ్వరరావు తన్నీరు కృష్ణఅర్జునరావు కోల్కపోవు సర్వేశ్వరరావు పాల్గొన్నారు, సాయంత్రం రాజకీయాలు వాటి ఆవశ్యకతపై జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు మల్లెంపాటి వీరభద్రరావు క్లాస్ తీసుకున్నారు,క్యూబా సంఘీభావనిది సేకరణ, 13250,సిపిఎం జిల్లా కార్యదర్శికి అందజేసిన సిపిఎం శ్రేణులు..

# రైతు రక్షణ పర్యావరణ హితం కోసం లక్ష్యం గా నూతన విత్తన చట్టం రుపోదించాలి ..

### విత్తన చట్టం ముసాయిదా పై అభిప్రాయ సేకరణ..

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14/ వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే నూతన విత్తన చట్టం రైతులు రక్షణ పర్యావరణ హితం ప్రధాన లక్ష్యం గా ఉండాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.శనివారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రాష్ట్ర విత్తన చట్టం ముసాయిదా పై అభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, సభ్యులు భూమి సునీల్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, నల్లమల వెంకటేశ్వరరావు జిల్లా వ్యవసాయ అధికారులు పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశం లోనే విత్తన భాండాగారం ఉందని కానీ కంపెనీలకు విత్తనోత్పత్తి చేస్తున్న రైతులకు రక్షణ లేదు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఒక కోటి 25 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతా ఉంటే 20 లక్షల క్వింటాలు విత్తనాలు అవసరం ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర అవసరాలకు మించి విత్తనాలు తయారీ

ఉత్పత్తి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు అనేక సంవత్సరాల నుంచి సమగ్ర విత్తన చట్టం లేకపోవడం మూలంగా లక్షల ఎకరాల్లో పంటలు నకిలీ విత్తనాల వల్ల దెబ్బతిని రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని నకిలీ విత్తనాలు నియంత్రణ కోసం సమగ్ర విత్తన చట్టం రూపొందించాలని అన్నారు ఒకనాడు రైతు తన పంట ఉత్పత్తి నుంచి విత్తనాలు తయారీ నుంచి 1990 వరకు ప్రభుత్వాలు విత్తనాలపై ఆధారపడి వ్యవసాయం ముందుకు సాగితే 1991 తర్వాత బౌల్ జాతి కంపెనీల ప్రవేశంతో విత్తనాలు తయారీ మొత్తం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిందని రైతులు నష్టపోతే నష్టపరిహారం పొందే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు ప్రభుత్వాలు నకిలీ విత్తనాలు విక్రయదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పిడి యాక్ట్ నమోదు చేస్తామని ప్రకటించడమే తప్ప ఆచరణలో కఠిన నిబంధనలు లేవని గత పది సంవత్సరాల కాలంలో 991 కల్తీ విత్తనాల కేసులు నమోదైతే ఎంతమంది మీద పీడి యాక్ట్ నమోతు యిందో వివరాలు కూడా లేవని అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా గా పేరు రావాలంటే విత్తనోత్పత్తి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు రైతుల ప్రయోజనాలు పర్యావరణం నూతన విత్తన చట్టం రూపొందాలని చట్టం ఎంత పకడ్బందీగా రూపొందించిన అమలు చేసే అధికారులు నిర్లక్ష్యంతో నీరుగారి పోతుందని నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు ఫిర్యాదు చేస్తే పోలీస్ శాఖ , వ్యవసాయ శాఖ ఫిర్యాదులు కూడా స్వీకరించడం లేదని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు ఆహార పంటలు వాణిజ్య పంటలతో పాటు ఉద్యానవన శాఖ పరిధిలోని పంటలను కూడా సమగ్ర విత్తన విధానంలో భాగం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పామాయిల్ తోటల్లో వస్తున్న ఆఫ్ టైం మొక్కలు రైతులు ఆదాయాల గండికోడుతున్నాయని అన్నారు , మొక్కజొన్న విత్తన కంపెనీలు తమ ఎజెంట్ లు ద్వారా ఇష్టానుసారం వ్యవహరిస్తు రైతులకు డబ్బులు చెల్లించకుండా మోసపూరిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నకిలీ విత్తనాల సమస్య తలెత్తినప్పుడు వ్యవసాయ శాఖ తక్షణమే స్పందించి సకాలంలో కల్తీ నిర్ధారణ చేయాలని రైతు నష్టపోయిన ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని నష్టపరిహారాన్ని తక్షణమే అందించే విధంగా జిల్లా కలెక్టర్ చైర్మన్గా కమిటీ ఉండాలని సివిల్ కోర్టులు వినియోగదారాల ఫోరం అధిక సమయం వల్ల రైతులు సకాలంలో న్యాయం పొందలేకపోతున్నారని ఫాస్ట్ ట్రాక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు జాతి కంపెనీల నుంచి రైతులను రక్షించేందుకు కఠినమైన చట్టాలు ఉండాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న నూతన విత్తనసట్టం దోహదపడాలని కోరారు ,ఈ కార్యక్రమంలో వివిధ రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు తోపాటు రైతులు వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, పాశంగులపాటి చలపతిరావు,బేగ్ రోషన్, రాజేష్ , ఇమ్మడి గోపాలరావు, రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఖాకీ చొక్కాల పంపిణీ...

ఆటో డ్రైవర్లకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్

సద్వినియోగం చేసుకోవాలని పిలుపు..

పాల్గొన్న ఐఎన్ టీయూసీ నేతలు, కాంగ్రెస్ శ్రేణులు

నగరంలోని వివిధ అడ్డాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు..







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (అక్షరంన్యూస్)

ఖమ్మం:ఆటో డ్రైవర్లకు యూనిఫాం కోసంఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఆర్థిక తోడ్పాటుతో ఖాకీ చొక్కాలను సిద్ధం చేయించారు. ఈ క్రమంలో నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పలువురు ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ శనివారం పంపిణీ చేశారు. పలు అడ్డాలకు సంబంధించి ఐఎన్ టీయూసీ నుంచి అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు తరలిరాగా.. వారందరికీ ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్ లతో కలిసి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఖాకీ చొక్కాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక చొరవతో ఇస్తున్న వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతోందని చెప్పారు. కార్మికులు, కర్షకుల కోసం అనేక పథకాలు అమలవుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ నాయకులు పాల్వంచ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు అడ్డాల నుంచి ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్తీక పుణ్య స్థానాల చేసేందుకు మెట్లు నిర్మించండి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ 14 /వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం తాటిపూడి గ్రామంలో ఉన్న కాలువ వద్ద కార్తీకమాసం సమయంలో భక్తులు స్నానాలు ఆచరించడానికి ఇబ్బందికరంగా ఉందని అందుకోసం మెట్లు ఏర్పాటు చేయాలని తాటిపూడి కాంగ్రెస్ నాయకులు నీటిపారుదల శాఖ ఏఈ వెంకటకృష్ణకు వినతిపత్రం అందించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో గ్రామంలో పూజలు చేసే సమయంలో ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు స్పందించిన అధికారులు మెట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జావ్వాజి నాగరాజు మంచాల జయరాజు,తాతా నిర్మల, దుగ్గిరాల శీను, జవ్వాజి వెంకటేశ్వర్లు, కాట్రాల నరసింహారావు, జవ్వాజి ఆంజనేయులు, జవ్వాజి పుల్లయ్య, నారపోగు సైదులు, నారపోగుచంద్రయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు,

## డిగ్రీ చివరి విడత అడ్మిషన్లు ప్రారంభం. .

### - ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్



బెల్లంపల్లి,జూన్ 14( అక్షరం న్యూస్)

బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ నోటిఫికేషన్ ప్రకారం మూడవ మరియు చివరి విడత డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో డిగ్రీ సీట్ల కేటాయింపు జరగగా ప్రస్తుతం డిగ్రీ ప్రవేశానికి చివరి అవకాశం అందుబాటులో ఉందని వివరించారు. అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు. దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని తెలిపారు.

లిఈనెల 19 వరకు అవకాశంలి

కాగ్, మూడవ మరియు చివరి విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని... ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని.. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బి జెడ్ సి కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం "బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్", బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ గారిని సంప్రదించాలని తెలిపారు.

# స్థానిక ఎన్నికలకు సర్కార్ రెడీ!

**వచ్చే నెలలోనే ఉంటాయని సీఎం సంకేతాలు**
**క్లీన్ స్వీప్ లక్ష్యంగా పని చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం**
**అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆదేశం**
**అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని సూచనలి**
**సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల మధ్య 10-15 రోజుల గ్యాప్**
**ఆ తర్వాత జడ్పీటీసీ, మున్సిపల్ ఎలక్షన్స్**

**ఓదెల/ పెద్దపల్లి జూన్14 (అక్షరం న్యూస్)**

:స్థానిక సంస్థల ఎన్నికలకు సర్కార్ సిద్ధమవుతున్నది. వచ్చేనెలలోనే ఎన్ని కలు జరిగే అవకాశం ఉందని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసేలా కష్టపడి పని చేయాలని నేతలకు ఇటీవల దిశానిర్దేశం చేశారు. ఈ టాస్క్ ను ప్రతి ఎమ్మెల్యే, మంత్రి సక్సెస్ చేయాలని.. ఇందుకు ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ లీడర్లు సహకరించాలని సూచించారు. ఈ ఎన్నికలు ఏడా దిన్నర ప్రభుత్వ పనితీరుకు పరీక్ష లాంటివని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ల క్ష్యంగా వ్యవహరించవద్దని చెప్పినట్టు తెలిసింది. క్యాడర్తో సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. దీంతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు మంత్రులు కూడా నియోజకవర్గాల బాట పట్టారు.లోకల్ బాడీ ఎన్నికల టాస్క్ ను మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ రెడ్డి అప్పగిం చారు. ఇటీవల మంత్రులు, ఎమ్మెల్యేలతో మాట్లాడిన ఆయన.. ఎన్నికలు కాస్త లేట్ అయినా 100 శాతం కొట్టి తీరాలని, క్లీన్ స్వీప్ చేయాలని అన్నట్టు తెలిసింది. "జిల్లా మంత్రులు, ఇన్చార్జ్ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను గడపగడపకూ చేర్చాలి. ఈ నెల చివరి వారం కల్లా నియోజకవర్గాల్లో అన్ని గ్రామాలను ఎమ్మెల్యేలు చుట్టి రావాలి. ఇక సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ నుంచి కౌన్సిలర్లు, వార్డు మెంబర్ల దాకా పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. గెలుపు గుర్రాలనే బరిలోకి దింపాలి. పార్టీ కోసం ముందు నుంచి పనిచేసినోళ్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. రెబల్స్ అనే మాట రాకుండా, అప్రమత్తంగా ఉంటేనే వందకు వందశాతం క్లీన్ స్వీప్ చేయగలం" అని చెప్పి నట్టు సమాచారం. ప్రతి నియోజకవర్గంలో స్థానిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్టీ అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలను రూపొందించేందుకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని సీఎం చెప్పడంతో.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ఇతర ప్రజాప్రతినిధులంతా ఇప్పటికే నియోజ కవర్గాల్లో పాగా వేశారు. క్యాడర్ తో సంప్రదింపులు కొనసాగిస్తూనే క్షేత్రస్థాయిలో తిరుగుతూ శంకుస్థా పనలు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.సర్పంచ్, ఎంపీటీసీలో ఏది ముందు?.. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో ఏవిముందు జరిగినా.. వీటి మధ్య కేవలం 10 నుంచి 15 రోజుల వ్యవధి మాత్రమే ఉండనున్నట్టు తెలిసింది. ఆ తర్వాతే జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న ట్టు సమాచారం. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ సింబల్ ఉండదు. ఎంపీటీసీ ఎన్నికలు మాత్రం పార్టీ గుర్తుతో జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఏ ఎన్ని కలు ముందు నిర్వహిస్తే అధికార పార్టీకి లాభం అనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగుతున్నది. దీనిపై ఇంకా ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. కాగా, ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు సర్పంచ్ ఎన్ని కలు ముందు నిర్వహించి, ఆ తర్వాతే ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నట్టు తెలిసిందిరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొలిసారిగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు చాలెంజిగా తీసుకున్న పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రస్థాయిలో ఎదుర్కోనున్న తొలి ఎన్నికలు కావడంతో అధికార పార్టీ సైతం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. ఇటీవల మంత్రివర్గ విస్తరణ చేయడంతో పాటు పీసీసీ కార్యవర్గాన్ని సైతం ప్రకటించడంతో కాంగ్రెస్ క్యాడర్ జోష్ మీద ఉంది. దీనికితోడు పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టారు. లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా రివ్యూలు నిర్వహిస్తూ అటు లీడర్లను, క్యాడర్ ను సమాయత్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపడ్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేస్తున్నారు.ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు . లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని స్టేట్ ఎలక్షన్ కమిషన్కు సర్కార్ నుంచి ఇటీవల ఆదేశాలు అందాయి. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగింది. ఇప్పటికే ఓటర్ల జాబితా




సవరణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపుతోపాటు ఎన్నికల సామగ్రిని సిద్ధం చేసింది. కేవలం రిజర్వేషన్లు, నోటిఫికేషన్ తేదీల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల కోసం వేచిచూస్తున్నది.కాగా, ఇప్పటి వరకు స్థానిక సంస్థల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉన్న రిజర్వేషన్ల ప్రకారమే తాజాగా ఎన్నికలు జరుగుతాయని ఆఫీసర్లు చెప్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో ఆమోదించి పంపిన బిల్లు రాష్ట్రపతి దగ్గరే పెండింగ్ లో ఉంది. అది ఇప్పట్లో తేలే పరిస్థితి కనిపించకపోవడంతో పార్టీ పరంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అధికార పార్టీ నిర్ణయం తీసుకుంది. దీంతో చట్ట ప్రకారం బీసీలకు 23 శాతం వరకు సీట్లు కేటాయించినా.. ఓఎన్ కేటగిరీలో మిగిలిన సీట్లను కేటాయించనున్నట్టు తెలిసింది.!.

## ప్రమాదంలో మరణించిన పాలసీదారుడి కుటుంబానికి స్టార్ హెల్త్ రూ.10 లక్షల చెక్ అందజేత



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రమాదవశాత్తు మృతి చెందిన తమ పాలసీదారుడి కుటుంబానికి స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆర్థిక భరోసా కల్పించింది. పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలం, పూసాల గ్రామానికి చెందిన గొల్లపల్లి రాంప్రసాద్ (24) ఇటీవల ప్రమాదంలో మరణించగా, ఆయన పాలసీకి నామినీగా ఉన్న తల్లి గొల్లపల్లి దేవేంద్రకు రూ.10 లక్షల క్లెయిమ్ చెక్కును అందజేశారు. శుక్రవారం కరీంనగర్లో స్టార్ హెల్త్ సీనియర్ ఏరియా మేనేజర్ కుమార్ గోపు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ కుమార్ గోపు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లు వాడటం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా, ఇతరుల నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు కారణమవుతోందనీ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, డ్రైవింగ్లో ఫోన్ వాడకాన్ని పూర్తిగా నివారించాలి. తద్వారా ప్రమాదాలను అరికట్టేందుకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏజెన్సీ మేనేజర్ మదసు సాగర్, ఏజెంట్ జి.అనిల్ కుమార్ మాట్లాడుతూ క్లిష్ట సమయంలో బీమా ఒక రక్షణ కవచంలా నిలుస్తుందన్నారు. క్లెయిమ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, బాధిత కుటుంబానికి సహాయంగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బందితో పాటు గ్రామస్థులు, బాధిత కుటుంబ బంధువులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కి ఘన స్వాగతం

**అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న కొప్పుల**



**పెద్దపల్లి టౌన్ జూన్ 14 అక్షరం న్యూస్**

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇటీవల అమెరికాలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొని తిరిగి స్వదేశానికి చేరుకున్నారు ఈ సందర్భంగా హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టులో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, పోలీసు హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ కు ధర్మపురి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారుఈ సందర్భంగా పలువురు నాయకులు శాలువాలు కప్పి పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు

## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**పెద్దపల్లి టౌన్ జూన్ 14 అక్షరం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మరియు గనులు శాఖ మంత్రివర్యులుగా నియమితులైన డా. వివేక్ వెంకటస్వామి మొదటి సారిగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా పెద్దపల్లి కమాన్ కూడలి వద్ద టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ భూషనవేణి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గజమాల వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్కపాక నరేష్ తూముల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పి యస్ విజయ్ కుమార్ మాటూరి నర్సయ్య దొడ్డి స్వామి ఎన్ ఎస్ యు ఐ నాయకులు కోదాది ప్రశాంత్ రాజ్ నాయకులు కవ్వంపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాలన చేతకాక ప్రజల దృష్టి మరల్చడానికి కేటీఆర్కు ఏసీబీ నోటీసులు

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్**

**వికారాబాద్, జూన్ 14,అక్షరం ప్రతినిధి:**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మరోసారి ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయడంపై బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటీసుల పేరుతో కాలయాపన చేస్తూ 6 గ్యారంటీల అమలును పక్కన పెడదామంటుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గతంలో ఏసీబీ అధికారులు కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి తేల్చలేకపోయారని ఆయన గుర్తు చేశారు. ఫార్ములా ఈ రేస్ లో ఎలాంటి అవినీతి జరగలేదని, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయక మోసం చేస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మిస్ వరల్డ్ పోటీలతో ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్, భారత దేశ ప్రతిష్టను దిగజార్చిందని మండిపడ్డారు. హైదరాబాదులో ఫార్ములా ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ నగరానికి ప్రత్యేక ఖ్యాతి లభించడంతోపాటు రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులకు మార్గం సుగమాం చేసిందని గుర్తు చేశారు.

## దళిత సేవారత్న" అవార్డును అందుకున్న "దుర్గం ప్రమీల - నగేష్ దంపతులను సన్మానించిన రామగుండం ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు "దళితసేవా రత్న" అవార్డును - 2025 సంవత్సరానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతుల తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ ఎంపిక చేసింది. ఈ మేరకు జూన్ 14న రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ దుర్గం ప్రమీల నగేష్ దంపతులను శాలువతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ప్రజాసేవలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తూ కరోనా విపత్కర సమయంలో నిత్యం నిత్యవసర సరుకులు కూరగాయలు పంపిణీ చేసినందుకు, నిరుపేదలకు విద్యా , వైద్యం, ఉపాధి మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు, రక్తదానం, విద్యాదానం, సేవాదానం, ఉద్యమాలు, పోరాటాలు, ఇతర సేవలతో , పౌర హక్కులు , మానవ హక్కుల కార్యకర్తగా, అవినీతి-అక్రమాలు దోపిడీ నిర్మూలనకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, తమ ఇంటినే లైబ్రరీగా మార్చి సమత లైబ్రరీని ప్రారంభించి బాలలకు జ్ఞానం పెంపొందిస్తున్నందుకు ఈ అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. అవార్డు గ్రహీతలు దుర్గం ప్రమీల నగేష్ లు మాట్లాడుతూ అవార్డుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని సమాజసేవకు 24l7 తమ శక్తివంచన మేరకు కృషి చేస్తామని తెలిపారు. ఈ అవార్డు ఎంపికకు కృషి చేసిన డాక్టర్ లక్ష్మీదేవి నరసయ్యకు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తికి, ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## పరామర్శ

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -14(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాడూరి కిషన్ కొద్ది రోజుల క్రితం రోడ్ ప్రమాదం లో గాయపడడం తో వారిని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ప్రమాదం జరిగిన తీరు,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కిషన్ త్వరగా కోలుకోవాలని చక్రధర్ రెడ్డి ఆకాంక్షించారు.వీరితో పాటు తెర్లు మద్ది మాజీ సర్పంచ్ కలకొండ కిషన్ రావు, తదితరులు ఉన్నారు

## రామగుండం ఆర్ఎస్టీపీఎస్ వద్ద బొగ్గు దొంగతన యత్నం విఫలం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి నుంచి గూడ్స్ వ్యాగన్ల ద్వారా ఎన్టిపిసి రామగుండం ప్లాంట్ కు బొగ్గు రవాణా చేస్తున్న వ్యాగన్ల నుంచి బొగ్గు దొంగిలిస్తున్న దొంగలను రామగుండం సిఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు.జూన్ 14, 2025 మధ్యాహ్నం 3 గంటల సమయంలో రామగుండం ఎన్టీపీసీ సమీపంలోని లక్ష్మీపురం వద్ద రైలు బోగీల నుంచి బొగ్గు దొంగతనం జరుగుతోందని సమాచారాన్ని సిఐఎస్ఎఫ్ ఇంటెలిజెన్స్ విభాగం అందుకుంది.ఈ సమాచారం తర్వాత అధికారులు వెంటనే స్పందించి, సత్వర చర్య బృందం మరియు ఇతర సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు.తనిఖీ సమయంలో నాలుగు నుంచి ఐదు మంది వ్యక్తులు బొగ్గు దొంగతనానికి యత్నిస్తున్నట్టు కనిపించారు. సిబ్బంది వస్తున్నారని గుర్తించిన వెంటనే వారిలో నలుగురు పరారయ్యారు. వారిలో ఒకరు ు వయసు సుమారు 80 సంవత్సరాలు ు వి. శ్రీను అనే వ్యక్తిని పట్టుకున్నారు.స్థలంలో నిందితులు ఉపయోగించిన వాహనాలు ఈ విధంగా ఉన్నాయి:బొగ్గుతో నిండి ఉన్న బొలెరో వాహనంబొగ్గుతో నిండి ఉన్న ట్రాక్టర్ ట్రాలీస్ప్లెండర్ మోటార్ సైకిల్ట్టుబడిన వ్యక్తి వద్ద రూ.18,470 నగదు, రెండు పాత తరహా మొబైల్ ఫోన్లు లభించాయి.నిందితుడిని, పట్టుబడిన వాహనాలను, నగదు మరియు ఫోన్లను పోలీసులకు అప్పగించారు. దీనిపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది

## సింగరేణి డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా) గా శ్రీ గౌతమ్ పొట్రు బాధ్యతల స్వీకరణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సింగరేణి సంస్థ లో డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా) గా నియమితులైన గౌతమ్ పొట్రు శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలను డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు అదనపు బాధ్యతగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సీఎండీ ఎన్. బలరామ్ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొట్రుకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్. డి. ఎం. సుభాని మరియు జీఎం మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వాలు మారిన "వైకుంఠధామం" నిర్మాణలు చేపట్టలె..

**-విలీన గ్రామాలపై ఇంత చిన్నచూపా..!**
**-గతంలో జిల్లా అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోలె**
**-ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజ్ గౌడ్**

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 14 (అక్షరం న్యూస్):**



సిరిసిల్ల పట్టణం సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డ్ చిన్న బోనాలలో వైకుంఠ దామం నిర్మాణం చేపట్టాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జిల్లా ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్న నిర్మాణం చేపట్టలేదని బిజెపి మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజ్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రోజున బత్తుల శంకర్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా మా వార్డులో వైకుంఠధామం లేక బత్తుల శంకర్ శవాన్ని సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న జంగమయ్య కుంట అటవీ ప్రాంతంలో దహన సంస్కారాలు నిర్వహించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతిచెందిన వారి మృతదేహాలను దహన సంస్కరణల కోసం తరలించడానికి ఉపయోగించే వైకుంఠ రథం అందుబాటులో లేకపోవడం చాలా దురదృష్టకరమని వైకుంఠ రథం కోసం మున్సిపల్ అధికారులను సంప్రదించగా సిరిసిల్లలో ఒక వాహనం మాత్రమే పనిచేస్తుంది, మిగతా వాహనాలు రిపేర్ లో మూలకు ఉన్నాయని వాటిని రిపేర్ చేసే వారు కూడా లేరని నిర్లక్ష్యపు సమాధానం చెప్పారని మండిపడ్డారు. విలీన గ్రామాలలో వైకుంఠ దామలు నిర్మాణాలు చేపట్టాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపల్ అధికారులకు అనేకసార్లు మొరపెట్టుకున్న స్పందించలేదని మండిపడ్డారు. విలీన గ్రామాలలో ఎవరైనా చనిపోతే వైకుంఠ రథాన్ని పంపించడం లేదని విలీన గ్రామాలపై చిన్న చూపు చూస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. మా వార్డులు సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో లేవా.. పన్నులు కట్టడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు స్పందించి విలీన గ్రామాలలో వైకుంఠధామాలు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జూన్ 14, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా లయన్ డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లయన్స్ క్లబ్ 24వ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా పూర్వ జిల్లా గవర్నర్ లయన్ రేకులపల్లి విజయ వ్యవహరించి, అధ్యక్షులుగా డాక్టర్ జూపల్లి తిరుమలరావు, ప్రధాన కార్యదర్శిగా ఎరబెల్లి సుధీర్ రావు, కోశాధికారిగా తమ్మనవేని సతీష్, ఉపాధ్యక్షులుగా పూసాల సాంబమూర్తి ఇతర కార్యవర్గ సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 320%+% జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని, ఎంతోమంది పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం, చూపు లేని వారికోసం ఉచిత కంటి చికిత్స శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతోమంది అందులకు ఉచితంగా ఆపరేషన్ చేయించారని కొనియాడారు. అలాగే నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మరిన్ని ఉత్తమ సేవా కార్యక్రమాలు చేసి క్లబ్బును ఉన్నతంగా నిలపాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జూపల్లి తిరుమలరావు మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, సభ్యులందరి సమన్వయంతో రానున్న కాలంలో సుల్తానాబాద్ క్లబ్బును జిల్లాలో ఉత్తమ క్లబ్బుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా 320 జి జిల్లా గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వరరావు, పూర్వ జిల్లా గవర్నర్ రేకులపల్లి విజయ, జి.ఎం.టి(డీ) బంక రామస్వామి, జి.ఈ.టి (డి) మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, రీజియన్ చైర్మన్(డి) రేకులపల్లి శశాంక, జోన్ చైర్మన్(డి) మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో–ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, పూర్వ అధ్యక్షులు గజబీంకర్ జగన్, ధీకొండ భూమేష్, గుడిమల్ల




కనకయ్య, సభ్యులు పిట్టల వెంకటేశం, రాయల్ల నవీన్, కట్ల సంపత్, ఆడెపు పాండు, పూసాల రామకృష్ణ, కోడూరి వెంకటేశం, పల్ల అనిల్ కుమార్, నాగమల్ల ప్రశాంత్, పల్ల శరత్, చకిలం వెంకటేశ్వర్లు, ఏనుగు నరేందర్ రెడ్డి, ఆడెపు సదానందం, దావల్ల నరేందర్, తాటిపల్లి రాజు, దాసరి ప్రసాద్, నోముల వేణుగోపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు డెవలప్మెంట్ ఫోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఉప్పు సదానందం

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జూన్ 14, అక్షరం న్యూస్.**



మున్నూరు కాపు డెవలప్మెంట్ ఫోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కనుకుల గ్రామానికి చెందిన ఉప్పు సదానందం ను నియమించారు. ఈ నియామకాన్ని మున్నూరు కాపు డెవలప్మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవికుమార్ పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల బాంధవులు ఉప్పు సదానందం కు అభినందనలు తెలిపారు .

## గోదావరిఖనిలో రూ.26 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన రామగుండం ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని పట్టణం చౌరస్తా ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న రూ.27 కోట్ల విలువైన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ సింగరేణి సంస్థ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారుప్రాజెక్టు పురోగతిని వివరణగా అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యత, నిర్మాణ వేగం మరియు పారదర్శకతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "గోదావరిఖని ప్రజలకు ఆధునిక వాణిజ్య సదుపాయాలు కల్పించడమే ఈ షాపింగ్ కాంప్లెక్స్ లక్ష్యం. ఇది ఒక వైపు నగర అభివృద్ధికి దోహదం చేస్తే, మరోవైపు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి," అని అన్నారు. ఇతర అభివృద్ధి పనులతో పాటు ఈ ప్రాజెక్టు కూడా నగర ముఖచిత్రాన్ని మార్చనున్నదని ఎమ్మెల్యే గారు హర్షం వ్యక్తం చేశారు. "ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం. సింగరేణి మరియు మున్సిపల్ అధికారులతో సమన్వయం కలిగిన విధంగా ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తిచేయాలని ఆదేశం చాను," అని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యవేక్షన కార్యక్రమ ంలో సింగరేణి అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్థానిక కార్పొరేటర్లు, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధికారులు మరియు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. పనుల ప్రగతిపై అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల్లో ఈ ప్రాజెక్టుపై మంచి ఆసక్తి నెలకొంది. ఇది పూర్తయిన తర్వాత గోదావరిఖని ప్రాంతం వ్యాపారా భివృద్ధిలో ఒక ప్రధాన కేంద్రంగా మారుతుందనే నమ్మకం ఉందని అన్నారు. వీరి వెంట షాపింగ్ కాంప్లెక్స్ సంబంధిత అధికారులు ఇంజనీర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి బాలరాజు తిప్పారావు శ్రీనివాస్ ముస్తఫా కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## అన్ని దానాల కన్నా రక్త దానం మిన్న

**కుల మత బేధాలు చూడనిది రక్తం మాత్రమే**
**ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్లో రక్తదాన శిబిరం**
**శ్రీ చైతన్య ఏజీఎమ్ పల్లె వెంకట్**
**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్ గౌడ్**






**వికారాబాద్, జూన్ 14,అక్షరం ప్రతినిధి:**




జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానానికి మించిన గొప్ప దానం మరొకటి లేదని శ్రీ చైతన్య స్కూల్ ఏజిఏం పల్లె వెంకట్ ,ఏసిఓ వీరయ్య స్వామి అన్నారు. వికారాబాద్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు..రక్తదానం చెయ్యండి – ప్రాణదాతలుకండి అనే నినాదంతో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొని రక్తదానం చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రస్తుత కాలంలో రక్తదానం అన్ని దానాల కంటే మిన్నదని ప్రతి ఒక్కరు ఎలాంటి అపోహలు లేకుండా రగ్దానం చేసి ఇతరుల ప్రాణాలు కాపాడేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ శశికళ, వైస్ ప్రిన్సిపాల్ రాజేష్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన గుండెపోటు, క్యాన్సర్ బారిన పడకుండా ఉండవచ్చన్నారు...ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రమేష్–ఇంచార్జి శివ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు...

## కార్పొరేషన్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే సమావేశం



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో కార్పొరేషన్, అంతర్గం, పాలకుర్తి మండలం చెందిన ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులతో శనివారం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల మధ్యకు మరింత చేరవలసిన అవసరం ఉందని, ప్రతి గ్రామంలోనూ ఈ సమాచారాన్ని ప్రజలకు సమర్థవంతంగా తెలియజేయాలని నాయకులను కోరారు. ముఖ్యంగా పింఛన్లు, ఇంటి నిర్మాణాలు, విద్యుత్, సాగునీరు, వైద్యం వంటి అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరాలని సూచించారు. అలాగే రేపు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ నాయకుడు పార్టీ అభ్యర్థుల విజయాన్ని నిర్ధారించేందుకు తాము సమర్థంగా కృషి చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. పార్టీ గెలుపు ద్వారా అభివృద్ధి కొనసాగుతుందని, నాయకుల సమిష్టి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. నాయకులంతా పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఏసిపి గజ్జికృష్ణ



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 14 అక్షరం న్యూసబీ**
ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు రక్తదాతలను ప్రోత్సహించడం, ఆయన గతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సిఫారసు మేరకు రాజ్ భవన్ వర్గాలు ఏసీపీ గజ్జి కృష్ణ సేవలను గుర్తించి, బెస్ట్ మోటివేటర్ అవార్డుకు ఎంపిక చేశారు. ప్రజలకు విశేష సేవలు అందించిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ శనివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణకు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేసిన ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా??ఆయన స్వయంగా రక్తదానం చేసి మానవతా విలువలను చాటారు. యువతను రక్తదానానికి ప్రోత్సహిస్తూ మంచి సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, సింగరేణి అధికారులు, స్థానిక యువత, గణనీయమైన సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు. రక్తదానం చేసిన తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ %–%"రక్తదానం ఒక ప్రాణదానం. ఇది చేసే వారు నిజమైన హీరోలు. ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరానికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలి. దీనివల్ల ఎదుటి జీవితాన్ని రక్షించడమే కాకుండా, మన ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది" అని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వలు ఎప్పుడూ భద్రంగా ఉండేలా చూడాలని, అత్యవసర సమయంలో ఎటువంటి లోటు లేకుండా ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నది ఎమ్మెల్యే సూచన. ఆసుపత్రి వర్గాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు యువత రక్తదానం చేయడం విశేషం. రక్తదానం చేస్తూ యువతీయువకులు 'జీవితం కోసం బహుమానం రక్తదానం' అనే నినాదంతో ముందుకు రావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ డాక్టర్స్ తదితరులున్నారు.

## ఎన్టిపిసి రామగుండం, తెలంగాణలో హిందీ వర్క్షాప్ విజయవంతంగా నిర్వహణ







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రాజ్ భాష హిందీ అమలులో 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగాఎన్టిపిసి రామగుండం , తెలంగాణలో ఉద్యోగుల కోసం హిందీ వర్క్షాప్ మిలీనియం హాల్లో శనివారం నిర్వహించారు. రాజభాషా ప్రయాణం 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, హిందీని రోజువారీ, అధికారిక వ్యవహారాల్లో ఉపయోగించే విధానాలపై ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగింది. శిక్షణా కార్యక్రమాన్ని కార్పొరేట్ కమ్యూనికేషన్ విభాగానికి చెందిన అధికారి రూపాలీ రంజన్ నిర్వహించారు. ఉద్యోగులు తమ దినచర్యలో హిందీని ఎలా సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చో వివరణాత్మకంగా ప్రదర్శించబడింది. ఇందులో భాగంగా, హిందీ భాషను అధికారికంగా ఉపయోగించడంలో తోడ్పడే పలు డిజిటల్ యాప్ల వినియోగాన్ని కూడా వివరించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ జనరల్ మేనేజర్ విజయ్ కుమార్ సిక్దార్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులంతా రోజువారీ జీవితంలో మరియు అధికారిక వ్యవహారాల్లో హిందీని మరింతగా వాడాలని ఆకాంక్షించారు. ఉత్సాహాన్ని మరింత పెంపొందించేందుకు, లోగో రూపకల్పన మరియు చిన్న వీడియో సృష్టి వంటి పోటీలు ప్రకటించారు. ఈ పోటీల్లో ఉద్యోగులు తమ సృజనాత్మకతను చాటేందుకు ఆహ్వానించారు. వర్క్షాప్లో పాల్గొన్న అందరికీ హిందీ భాషపై అవగాహన పెంచేందుకు పుస్తకాలుపంపిణీ చేశారుఈ కార్యక్రమంలో ప్రవీణ్ కె. చౌధరి (డిజిఎం – మానవ వనరులు), జితేంద్ర కుమార్ (డిజిఎం – మానవ వనరులు), ఆదేశ్ కుమార్ పాండే (సీనియర్ మేనేజర్ – మానవ వనరులు)తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 50 ఏళ్లుగా ఎన్టిపిసి లో రాజ్ భాష హిందీ అమలు కోసం ప్రత్యేక వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) జూన్ 14, అక్షరం న్యూస్.**
నూతనంగా రాష్ట్ర కార్మిక ఉపాధి పరిశ్రమలు గనుల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా తన నియోజకవర్గానికి వెళ్తున్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి సుల్తానాబాద్ లో బి.ఆర్.అంబేద్కర్, కాక వెంకటస్వామి విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం పార్టీ శ్రేణులు,కాక అభిమానులు మంత్రి కు ఘన స్వాగతం పలికారు. భారీ బాణాసాంచ పేల్చి ఘనంగా గజమాల శాలువా,బోకిలతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత గాజుల రాజమల్లు తో పాటు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, కోడం అజయ్, కొమురయ్య,ఎలిగేడు మండలానికి చెందిన శ్రీనివాస్, తో పాటు పల్లె రామ్ రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉ నుకొండ శ్రీధర్. సజ్జద్, ఐ.ఎన్టి. యూ.సి .జిల్లా ఉపాధ్యక్షులు నీరటి శంకర్, కల్లేపల్లి శంకర్, సంకనపల్లి లక్ష్మయ్య, మామిడిపల్లి బాపయ్య, కోటగిరి పాపయ్య, బొంకూరి కైలాసం, గాజుల అరుణ్, రఫిక్, పహీం, సాతూరి రవీందర్,తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్ జి 1 ఏరియా నూతన అధికార ప్రతినిధిగా పదవి బాధ్యతలు

### చేపట్టిన పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డిని శాలువాతో సన్మానించిన ఆర్జీ.1 ఏరియా ఐ.యన్.టి.యుసి నాయకులు.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఆర్.జి. 1 ఏరియాకు నూతన అధికార ప్రతినిధిగా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని ఐ.యన్.టి.యుసి నాయకులు. ఘనంగా శాలువాతో సన్మానించి బొకేలు అందజేశారు.ఈ సందర్భంగా సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నరసింహారెడ్డి మాట్లాడుతూ రామగుండం ఏరియా-1 అధికార ప్రతినిధిగా భాధ్యతలు చేపట్టిన రవీందర్ రెడ్డి, ఉద్యోగుల సంక్షేమం, పారిశ్రామిక సంబందాలు కొనసాగిస్తూ ప్రగతి పదంలో దుసుక పోవుటకు వేగవతంగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలతో ముందుకుకేల్లాలని తెలిపారు.. ఈ కార్యక్రమములో ఐ.యన్.టి.యుసి నాయకులు యస్. నర్సింహ రెడ్డి, సెంట్రల్ ఉపాధ్యక్షుడు, కే. సదానందం ఆర్జీ.1 ఉపాధ్యక్షుడు, నాయకులు బి.పోషం, రాజేందర్, కృష్ణ, పుట్ట రమేష్, గుండేటి శ్రీనివాస్, కే. బుచ్చయ్య, పృధ్వీ రాజ్,పర్సు రాం శంకర్, మల్లికార్జున్ అన్ని గనుల పిట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరపాలక సంస్థలో అంటు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
వర్షాకాలంలో అంటువ్యాధుల బారిన పడకుండా అప్రమ త్తంగా ఉండాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి సూచించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం సంజయ్ గాంధీ నగర్, సంతోష్ నగర్ ( 8 ఇంక్ లైన్ కాలనీ ) ,రామగుండం ప్రాం తాలలో నిర్వహించిన అవగాహన



కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నా రు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , చెత్త బయ ట పడవేయకుండా ఇంటి ముందుకు వచ్చే మునిసిపల్ వాహనానికి అందించాలని, నిలువ ఉన్న నీటిని తొలగించుకో వాలని సూచించారు. ఈ సందర్భంగా మునిసిపల్ సిబ్బంది దోమల పెరుగుదల నివారించడానికి రసాయనాల స్ప్రే, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్ర



మాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి,కిరణ్, మెప్మా సి ఓ లు శ్వేత, శమంత, ,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, ఆర్ పి లు ,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ పది వేలు చెల్లించాలి.

### రైల్వే, ఆర్టీసీ లో 50 శాతం ప్రయాణ రాయితీ కల్పించాలి.

### నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులు.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండల కేంద్రం డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఆల్ స్టేట్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వయోధికుల హక్కుల పరిరక్షణ కొరకై శనివారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగంలో వయోధికుల హక్కుల చట్టం రూపొందించబడినదని, ఈ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని, అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా వృద్ధులు పోషించుకోలేని స్థితిలో ఉన్నవారికి వారి పిల్లలు భరణం చెల్లించాలని, వృద్ధుల ఆస్తి పై వారికి సంపూర్ణ అధికారం ఉన్నదని, వృద్ధులకు గౌరవప్రదమైన జీవితం ప్రసాదించేందుకు ప్రభుత్వాలు పూనుకోవాలని అన్నారు.దేశానికి వెలుగు నిచ్చిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ రూ.10,000 చెల్లించాలని, వృద్ధులకు ఆర్.టి.సి బస్సులో 50%రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. కరోన సమయంలో రద్దు కాబడిన రైల్వే ప్రయాణం లో వృద్ధులకు రాయితీలు పునరుద్ధించాలని, బ్యాంకులు,పోస్ట్ ఆఫీసులందు వృద్ధులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని,వృద్ధులకు రేషన్ కార్డు ద్వారా ఇంటింటికి మొబైల్ వ్యాన్ ద్వారా చిరు ధాన్యాలు ఉచితంగా పంపిణీ చేయాలని, సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు అపరిమిత వైద్య సేవలు అందించాలని, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డ్, బెడ్స్ ఏర్పాటు చేయాలని, వయోధికులకు కంటి అద్దాలు, చేతి కర్రలు ఉచితంగా ఇవ్వాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మరియు నాయకులు కొట్టే మల్లయ్య, చుక్కల నర్సయ్య, ఎం.రాజనర్సు ,టి.శ్రీ వాస్,జి. వి.రాజి రెడ్డి, టి.రాజ్ కుమార్, బి మునిందర్ రెడ్డి,మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్ టి పి స జ్యోతి ఫంక్షన్ హాల్‌లో ఆరు రోజుల యోగ శిబిరం ప్రారంభం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 14 నుంచి 20 తేదీ వరకు నిర్వహించే ఆరు రోజుల యోగ శిబిరం జ్యోతి నగర్ టౌన్షిప్ లోని జ్యోతి ఫంక్షన్ హాల్ లో శనివారం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని పరిశోధన %ఉ% శిక్షణ విభాగం కార్యనిర్వాహక సంచాలకుడు చందన్ కుమార్ సమంత , డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత ఆధ్వర్యంలో ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిబిరం సంస్థ ఉద్యోగులు , వారి కుటుంబ సభ్యుల కోసం నిర్వహించబడుతోంది. యోగ శిబిరం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ప్రసంగిస్తూ యోగం మన ఆరోగ్యానికి మరియు సంతులిత జీవనానికి ఎంత ముఖ్యమో వివరించారు. ప్రతిరోజూ యోగాన్ని జీవన శైలిలో భాగంగా చేసుకోవాలని అందరిని ప్రోత్సహించారు.ఈ యోగ శిక్షణ శిబిరాన్ని విజయ కుమార్ యోగా శిక్షకునిగా నడుపుతున్నారు. శాఖాధిపతులు, విభాగాధిపతులు, డీఎంఎస్ సభ్యులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. 100కి పైగాఎన్టిపిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజ మార్గం

### జిల్లా కోర్ట్ లొ జాతీయ లోక్ అదాలత్
### లోక్ అదాలత్ లొ రాజిపడ్డ 11588 కేసులు
### వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి



**వికారాబాద్, జూన్ 14,అక్షరం ప్రతినిధి:**
వికారాబాద్ జిల్లా కోర్ట్ లొ శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించగా ప్రధాన న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ .రాజీపడ దగ్గ కేసులు రాజీచేసుకుందుకు మంచి అవకాశం. ప్రతి మూడు నెలలకి ఒకసారి నిర్వహించే లోక్ అదాలత్ లొ రాజిపడ దగ్గ కేసులు అనగా అన్నదమ్ముల మధ్య తగాదాలు, చెక్ బౌన్స్,ప్రిలిగేషన్ కేసులు ,,సైబర్ క్రైమ్. డ్రాంకన్ డ్రైవ్ కేసులు కేసులు, మోటార్ వెకిల్ ప్రమాదము కేసులు కుటుంబ తగాదా కేసులు భార్యభర్తల కేసులు ఇలాంటి వన్ని కేసులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగకుండా రెండువర్గాలు కూర్చుని మాట్లాడు కుని కేసులను తొలిగించుకునే అవకాశం జాతీయ న్యాయసేవ చట్టం 1987లోసుక రావడం జారిగి నది ఎందుకంటే న్యాయమూర్తుల సంఖ్య తక్కువగా ఉండడము, కేసులసంఖ్య పెరిగి పోవడము జరుగుతుండని వేసిన,కేసులకు సత్వరా న్యాయము జరగ పోతుంది కాబట్టి ఇ లోక్ ఆదాలత్ ద్వారా రాజి పడదగ్గ కేసులు రాజిపడేలా అవకాశం కల్పించారు కాబట్టి, చిన్న కేసులకి ఎల్లతరబడి కోర్ట్ చుట్టూ తిరుగకుండా ఉంటుంది అనే ఉద్దేశముతో లోకాదాలత్ పెట్టడము జరిగిందన్నారు .ఈ కార్యక్రమం. జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్, జిల్లా న్యాయసేవ కార్యదర్శి,న్యాయమూర్తి సీనియర్ సివిల్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి శాంతి లత జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి.బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బస్వరాజ్. ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ శంకరయ్య. పిపి లు మేరాజ్ బేగం. దీపారాణి మరియు న్యాయవాదులు సం పూర్ణానంద్ మాధవ్ రెడ్డి వసుంధర శ్రీనివాస్ రాజశేఖర్ రాజు మోహన్ రాథోడ్ మరియు బార్ న్యాయవాదులు పోలీస్ అధికారులు పాలుగొన్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అద్వర్యంలో రక్తదాన శిబిరం



**పెద్దపల్లి టౌన్ జూన్ 14 అక్షరం న్యూస్**
ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన రక్తనిధి కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అద్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ను జిల్లా వైద్య అధికారి అన్నప్రసన్న కుమారి మరియు హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి వైద్యుడు శ్రీధర్ తో కలిసి ప్రారంభించారు యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేసారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు పాంపాటి శ్రీకాంత్, వీరగోని శ్రీనివాస్, అనిల్, రాజ్ కుమార్, శ్రవణ్ సిబ్బంది పాల్గొన్నారు

# రాజీ మార్గమే రాజ మార్గం లోక్ అదాలత్‌లతో సమ న్యాయం

## - జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్





**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జూన్ 14, అక్షరం న్యూస్.**
రాజీ మార్గమే రాజ మార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని, రాజీ మార్గంతో కేసులు పరిష్కరించుకోవచ్చని, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, సివిల్ కేసులకు సంబంధించిన 467 కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి భోయిని భూమయ్య, ఏజీపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాదారి ఆంజనేయులు, వీకటి సంతోష్ కుమార్, న్యాయవాదులు పబ్బతి లక్ష్మీకాంత రెడ్డి, ఆవుల లక్ష్మి రాజం, వొడ్నాల రవీందర్, ఆవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్ లతో పాటు పలువురు న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ - 15 గృహలక్ష్మి స్వర్ణ కంకణ గ్రహీత ఇల్లివందుల సరస్వతి దేవి జయంతి

## సాహిత్య సరస్వతి ఇల్లివందుల -ప్రస్తావన

తెలుగు సాహిత్యంలో మహిళల సాహిత్య సాధనకు నిలిచిన ప్రతిభా వనితలు చాలా మంది ఉన్నారు. కానీ సమగ్ర సాహిత్య రచనలో వైవిధ్యం చూపిన వారిలో శ్రీమతి ఇల్లివందుల సరస్వతీదేవి (1918–1998) అగ్రగణ్యురాలు. లిజననం ఇల్లివందుల సరస్వతీదేవి 1918 జూన్ 15న పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం పట్టణంలో జన్మించారు. ఆమె జన్మస్థానం కోస్తా ప్రాంతమైనా, జీవితపథాన్ని తెలంగాణలో కొనసాగించి, రెండు ప్రాంతాల సాహిత్య గుణాలను ఏకముగా మిళితం చేసిన రచయిత్రిగా వెలసారు. సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన సరస్వతీదేవి చిన్నతనంలోనే వివాహం అయ్యింది. ఆమె భర్త శ్రీ సీతారామారావు గారు ఖమ్మం జిల్లాకు చెందినవారు. వివాహానంతరం ఆమె స్థిర నివాసం హైదరాబాద్ నగరంగా మారింది. ఇక్కడ గమనించవలసిన ముఖ్యమైన అంశం కోస్తా వాస్తవ్యురాలైన సరస్వతీదేవి జీవితంలో తెలంగాణ జీవన ప్రమాణాలకూ, సాహిత్య భాషాకూ సమగ్ర స్థానం కలిగించడం. ఇది ఆమె రచనలలో స్పష్టంగా ప్రతిఫలిస్తుంది. ఈ ప్రాంతీయ జీవన అనుభవం ఆమె రచనలకు భిన్న స్వరాన్ని, భావప్రబలతను అందించింది. ఆమె కుటుంబ నేపథ్యం విషయానికొస్తే, తల్లిదండ్రులు వెంకటలక్ష్మమ్మ వెంకటపయ్య. 1918 జూన్ 15 న జన్మించింది. సరస్వతీదేవి చిన్నపుట్టే తల్లిని కోల్పోయారు. అయితే పెత్తల్లి రమణమ్మ గారు తల్లితనం చూపిస్తూ, ప్రేమతో పెంచారు. శ్లోకాలు, భాగవత కథలు చెప్పుతూ, జానపద గీతాలు పాడుతూ పిల్లల్ని సాంస్కృతికంగా తీర్చిదిద్దారు. ఆమె ప్రభావం పిల్లలందరిమీదా, ముఖ్యంగా సరస్వతీదేవిపై చాలాగా చూపింది.

### విద్యాభ్యాసం

ఇల్లివందుల సరస్వతీదేవి విద్యాభ్యాసం అనేక అడ్డంకులను అధిగమించి జరిగింది. సామాజిక పరిమితులు, కుటుంబ బాధ్యతలు, ఆర్థిక పరిస్థితులు వంటి విభిన్న ప్రతిబంధకాలను ఎదుర్కొంటూ సాగింది. తన భర్త శ్రీ సీతారామారావు గారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యవృత్తిలో కొనసాగుతుండగా, వారిసహకారంతో ఆమె విద్యార్థినిగా మారగలిగారు. ఆమె జర్నజం లో డిప్లొమా చేశారు.

### సాహిత్య ప్రక్రియల విస్తృతి

ఇల్లివందుల సరస్వతీదేవి రచన జీవితం 1943 నాటినుండి ప్రారంభమై, సుమారు ఐదు దశాబ్దాలపాటు కొనసాగింది. ఆమె రచనల విస్తీర్ణం చాలా విభిన్నమైనది. ఆమె రచించిన కథలు, నవలలు, జీవిత చరిత్రలు, చారిత్రిక వ్యాసాలు, శ్రవ్య నాటికలు, బాల సాహిత్యం మొదలైన ప్రక్రియలన్నింటిలోనూ స్పష్టంగా ప్రామాణికత కనిపిస్తుంది. సాధారణంగా రచయితలు ఒకటి లేదా రెండు ప్రక్రియలకే పరిమితమవుతారు. కానీ సరస్వతీదేవి అనేక ప్రక్రియల్లో తన ప్రతిభను చూపగలిగినవారు.

### భావప్రకటనలో ప్రత్యేకత

ఆమె కథలలోని శిల్పం సాధారణమైనట్టే కనిపించినా లోతైన విశ్లేషణకనిపిస్తుంది. ఉదాహరణకు ఆమె రాసిన కథలోని పాత్రలు సామాన్య జీవితం నుంచి వచ్చి, సంక్లిష్ట భావోద్వేగాలను చక్కగా ప్రతిబింబిస్తాయి. ఆమె రచనలు ఒక సమయంలో పాఠ్యపుస్తకాలలోకి ప్రవేశించి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాయి. కథా ప్రక్రియలో ఆమె చూపిన సామర్థ్యం గురించి పరిశోధకురాలు కె.లలితాదేవి "తెలుగు కథానికలో మహిళా రచయితల వాణి" వ్యాసంలో ప్రస్తావించారు. (లలితాదేవి, సాహిత్య సుధా,1984) " ఆమె రచనలలో సంస్కారం, సంయమనం, సామాజిక చింతన" ను పరిశీలించారు.

### బాలసాహిత్యంలో మార్గదర్శి

ఇల్లివందుల సరస్వతీదేవి బాలసాహిత్య రచనలు పిల్లల కోసం కథలు, నాటకాలు, జీవిత చరిత్రలు రచించడం ద్వారా తెలుగు పిల్లల సాహిత్యంలో ఓ దిశను సూచించారు. ఆమె రచనలు చదువుతున్న పిల్లల ఊహాశక్తిని పెంపొందించేలా ఉండేవి. "బుజ్జి కథలు", "చిన్ని నాటికలు" వంటి రచనలు చేశారు. ఇవి ఇప్పటికీ చిల్డ్రన్ లిటరేచర్ అధ్యయనంలో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. ప్రముఖ బాలసాహిత్య పరిశోధకులు సీహెచ్. శేషగిరిరావు తన "తెలుగు బాలసాహిత్య పరిణామం" (శేషగిరిరావు, 2001) అనే గ్రంథంలో ఈ రచనల ప్రాధాన్యాన్ని విశ్లేషించారు.

### రచనల విస్తృతి

ఇల్లివందుల సరస్వతీదేవి రచనల పరిమితిని నిర్ణయించడం కష్టం. ఆమె ఒక నిర్దిష్ట ప్రక్రియకే పరిమితము కాలేదు. నవల, కథ, నాటిక, వ్యాస, జీవిత చరిత్ర, అనువాద రచన, శ్రవ్య నాటిక, బాలసాహిత్యం వంటి అనేక ప్రక్రియలతో సాహిత్య పరిధిని విస్తరించారు. సరస్వతీదేవి రచించిన నవలలు అనుపమ, భవతి భిక్షాం దేహి, తల్లి లేని పిల్ల, మంచు వీడిన మొగ్గ, నీ బాంచెను కాల్మొక్త (1976), దూరం చేసిన పోలి మేరలు. ఇవి స్త్రీల మనోభావాలను, కుటుంబ వ్యవస్థలో మహిళా పాత్రను, సామాజిక ఒత్తిళ్ల మధ్య మహిళ ఎదుర్కొనే సమస్యలను తాత్త్వికతతో ముడిపెట్టి అభివ్యక్తం చేశాయి. "నీ బాంచెను కాల్మొక్త" వంటి నవలలో ఆధునిక కుటుంబంలో చోటుచేసుకునే భావోద్వేగ పరిణామాలు మానవ సంబంధాల లోతును సూచిస్తాయి. ఈ నవలలను పరిశీలించిన తాటి సుజాతా తాము రచించిన తెలుగు నారీ నవల పరిణామం వ్యాసంలో పేర్కొనడం గమనార్హం. (సుజాతా, ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక, 1987), సరస్వతీదేవి 1968 నుండి అనేక నవలలు రచించారు. ఆ నవలల్లో స్త్రీల మనోభావాలు వివిధ కోణాలలో ప్రతిఫలించాయి. ఈ నవలల్లో నిర్మల, సావిత్రి, వైజయంతి, లిల్లీ వంటి మహిళా పాత్రలు కేంద్రంగా కథ సాగుతుంది.

### కథలలో సామాన్య జీవన చిత్రణ

కథా ప్రక్రియలో సరస్వతీదేవి స్పష్టమైన వ్యక్తిత్వాన్ని ప్రదర్శించారు. ఆమె కథల సంపుటులు అక్కరకు వచ్చిన చుట్టం, స్వర్ణ కమలాలు, తులసీ దళాలు అన్ని కథలలోనూ పల్లె జీవిత సత్యాలు, మధ్య తరగతి ఆశయాలు, వృద్ధుల ఉపేక్షిత స్థితి వంటి అంశాలు ప్రతిఫలిస్తాయి. ప్రత్యేకంగా ఓల్డ్ ఏజ్ హోమ్ కథలో వృద్ధులు అనుభవించే వదిలివేత భావనను హృదయవిదారకంగా చిత్రించారు. ఇంకా ఆమె కథలు ముత్యాల మనసు, అంతులేని బాధ, బలీయసి కేవల మీశ్వరాజ్ఞ, అదృష్ట రేఖ, కూరగాయలు, జీవన సామరస్యం, వెలుగు బాటలు, తీయని పలకరింపు %–% ఇవన్నీ సాధారణ జీవిత సంఘటనలనే ఇతివృత్తాలుగా తీసుకొని, పాత్రల మానసిక స్థితిని గోచరపరిచేలా రచించబడ్డాయి. "తీయని పలకరింపు" కథ పదవ తరగతి పాఠ్య పుస్తకంలో స్థానం దక్కించుకోవడం రచయత్రి కథాసామర్థ్యాన్ని విద్యా రంగం కూడా గుర్తించిందనే సూచికగా నిలుస్తుంది. సంక్షిప్తము గా చెప్పాలంటే ఆమె సుమారు 250 కథలు రాశారు. స్వర్ణకమలాలు కథాసంపుటిలో తొలి కథ కొండమల్లెలు, చివరి కథ స్వర్ణకమలాలు. ఈ కథలు తాత్కాలిక ఉల్లాసం కోసం కాక, శాశ్వత సత్యాలు, మారని విలువలను ప్రతిపాదించాలన్న ధ్యేయంతో సాగాయి. అమరేంద్రగారు ఈ సంకలనాన్ని "ఉత్తమాభిరుచులు పెంపొందించే ఉదాత్త రచనలు"గా ప్రశంసించారు. తులసిదళాలు అనే కథాసంపుటిలో 108 కథలు ఉన్నాయి. సామాజిక, కుటుంబపరమైన అంశాలపై ఈ కథలు మానవత్వంతో స్పందిస్తాయి. మొదటి కథ అక్క పెత్తనం, చివరి కథ గుణపాఠం. 'అక్క పెత్తనం'లో పెద్దదానిగా పెత్తనం చేసే పాత్ర వెనుక ఉన్న స్వార్థం, కుటుంబంపై ప్రభావం ను సమర్థంగా ఆవిష్కరించారు. అలాగే, 'అది ఇదే' కథ ద్వారా స్త్రీలు కూడా వ్యసనానికి బానిసలవుతారన్న సామాజిక వాస్తవాన్ని చర్చించారు. ఇంకా, రాజహంసలు అనే కథా సంపుటిలో ఐదు పెద్ద కథలు %–% బుద్ధిపిలిచింది, మనసు పలికింది, ఓగూటి పక్షులు, కొండంత మబ్బు, మూగమనసులు ఉన్నాయి. అదనంగా ఆమె యువ మాసపత్రికలో ప్రచురితమైన చందన అనే మరో ప్రాముఖ్యమైన పెద్దకథను కూడా రచించారు.

నాటికలలో బాల వీరులు, రాగంలో రంగులు నాటికల సంపుటి రూపంలో వెలువడ్డాయి. ఈ నాటికలు ఎక్కువగా బాలసాహిత్య దృక్కోణంలో, దేశభక్తి, నైతికత, సామాజిక చైతన్యం వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరిస్తాయి. నాటకరచనలో, రాగంలో రంగులు అనే సంపుటిలోని పన్నెండు నాటకాలు రేడియోలో ప్రసారమయ్యాయి. వీటిలో పచ్చిసుకాయలు, మగమహారాజు, కాంతమ్మగారి పేరంటం, యశోధర, కొత్త కోడలు వంటి నాటకాల ద్వారా ఆమె కుటుంబ, సామాజిక అంశాలను మనో విశ్లేషణతో ప్రవేశపెట్టారు. సరస్వతీదేవి రచించిన కళ్యాణ కల్పవళి అనే వ్యాస సంపుటి సామాజిక జీవన విలువలను, స్త్రీల ఆధ్యాత్మిక, సాంఘిక చింతనలను ప్రతిబింబిస్తుంది. అదేవిధంగా ఆమె రచించిన తేజోమూర్తులు, వెలుగు బాటలు, దరి జేరిన ప్రాణులు వంటి రచనల్లో ప్రముఖ వ్యక్తుల జీవిత విశేషాలను సంక్షిప్తంగా, సూటిగా అందించడం విశేషం. వీరిలో రాజబహద్దర్ వెంకటరామారెడ్డి, మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, బూరుగుల రామకృష్ణారావు, ఆదిరాజు వీరభద్రరావు తదితరులు ప్రముఖులు. ఈ వ్యాసాలు తరతరాల యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. అంతేకాకుండా, ఆమె చేసిన మనము మన ఆహారం (1981) అనే అనువాద గ్రంథం, ఆమెకు వైదిక సాహిత్యం, ఆరోగ్య విజ్ఞానంపై ఉన్న ఆసక్తిని సూచిస్తుంది. సరస్వతీదేవి రచించిన జాతి రత్నాలు రచనలో ఆమె జానపద శైలి ఉపయోగించి పౌరాణిక ఇతిహాసాలను గేయరూపంలో చక్కగా మలిచారు. ఆమె కథలు కన్నడ, తమిళ, హిందీ భాషల్లోకి అనువదించబడ్డాయి. అంతేకాదు, ఆమె స్వయంగా ఇతర భాషల నుండి కథలను తెలుగులోకి అనువదించారు. బాలసాహిత్యంలో, ఆమె ఇందిరా ప్రియదర్శిని గ్రంథంలో ఇందిరాగాంధీ బాల్యాన్ని, కుటుంబపరిస్థితులను, రాజకీయ జీవిత ప్రారంభాన్ని పిల్లల హృదయాలకు తగిన విధంగా రచించారు.

### శీర్షిక నిర్వహణ

ఇల్లివందుల సరస్వతీదేవి సాహిత్య ప్రయాణానికి ఒక ప్రత్యేక మూలప్రవాహంగా నిలిచింది. ఆమె కృష్ణా పత్రికలో "ఇయంగే హేలక్ష్మీ" శీర్షికను నిర్వహించారు. ఈ శీర్షికలో గృహిణుల సమస్యలు, స్త్రీల సామాజిక పరిస్థితులు, విద్యా ఆవశ్యకత వంటి అంశాలను సంభాషణల రూపంలో వినోదభరితంగా చర్చించారు. ఇక ఆంధ్ర పత్రికలో ఆమె నిర్వహించిన "వనితా లోకం" శీర్షిక మహిళల మౌలిక హక్కులు, అభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై దృష్టిపెట్టింది.

### పదవులు - బాధ్యతల వ్యాప్తి

ఇల్లివందుల సరస్వతీదేవి రచనా జీవితం మాత్రమే కాక, సమాజ సేవ రంగంలోనూ విశిష్టంగా రాణించారు. 1934లో యల్లాప్రగడ సీతాకుమారి సహకారంతో, హైదరాబాద్ నగరంలో "ఆంధ్ర యువతి మండలి" స్థాపించి, ఆ సంస్థకు కార్యదర్శిగా, తదుపరి ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. అంతేకాక, జైలు విజిటర్గా మూడు సంవత్సరాల పాటు నేరస్తుల్లో మానసిక మార్పును తీసుకురావడానికి కృషి చేశారు. ఆ విధంగా మారుమూల జీవితాలలో సామాజిక పునర్నిర్మాణానికి భాగస్వామ్యమయ్యారు. ఈ సేవలపై "తెలంగాణలో స్త్రీ సామాజిక సేవా చరిత్ర" అన్న పరిశోధనలో కాంతారావు విశేషంగా ప్రస్తావించారు. ఇంకా కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో సినిమా అవార్డు కమిటీల సభ్యురాలిగా ఆమె చేసిన సేవలు ప్రముఖ కళాకారులను గుర్తించి ప్రోత్సహించడంలో కీలకంగా నిలిచాయి. 1958లో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి నామినేటెడ్ సభ్యురాలిగా ఎంపికై, 1966 వరకూ ఎమ్మెల్సీగా విధులు నిర్వర్తించారు. ఆమె పదవీకాలాన్ని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చరిత్రలో "మహిళా నాయకత్వ ప్రతీక"గా వెంకటరెడ్డి గారు ఆంధ్ర శాసన మండలి గతవైభవం వ్యాసము లో అభివర్ణించారు.

### ఇతర విశేషాలు

బాపట్లలో నివసిస్తున్న సమయంలో, కనుపర్తి వరలక్ష్మమ్మ స్థాపించిన స్త్రీహితైషిణి మండలితో సరస్వతీదేవి, యల్లాప్రగడ సీతాకుమారి కలిసి చురుకుగా పాల్గొన్నారు. ఆలోచనాపరంగా, కొందరి సహకారంతో మాడపాటి మాణిక్యమ్మ, సీతాకుమారి అధ్యక్షతన స్త్రీల కోసం ప్రత్యేక మండలి ఏర్పాటు చేశారు. అదే మండలి అనంతరం ఆంధ్ర యువతీ మండలిగా అభివృద్ధి చెందింది.

### అవార్డులు

ఇల్లివందుల సరస్వతీదేవి రచనా జీవితములో ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది "స్వర్ణకమలాలు". ఈ కథా సంకలనానికి లభించిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (1983). స్వతంత్ర భారతదేశ సాహిత్య చరిత్రలో ఆ అవార్డు పొందిన తొలి తెలుగు రచయిత్రిగా ఆమె నిలవడం గర్వకారణం. ఇదే రచనకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం కూడా లభించడం, రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ స్థాయిలోనూ ఆమె రచనా ప్రతిభకు సమాన గుర్తింపు లభించినదానికి నిదర్శనం. ఇది ఒకే రచనకు రెండు స్థాయిలలో పురస్కారాలు అరుదైన సంఘటన. అంతేకాక, 1974లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు ఆమెకు "ఉత్తమ రచయిత్రి" అవార్డు ప్రదానం చేయడం మరో విశిష్ట ఘట్టం. బాల సాహిత్య పట్ల ఆమె అంకితభావం మరొక ముఖ్యమైన గుర్తింపును తీసుకొచ్చింది. 1934 నుండి 1981 వరకూ బాలల కథలు, నాటికలు, బాల జీవితచరిత్రలు వంటి ప్రక్రియలలో ఆమె చేసిన సేవలకు గాను 1978లో బాలల అకాడమీ వారు ఆమెకు "బాలబంధు" బిరుదుతో సత్కరించారు. అంతేకాక, 1964లో ఆమె "గృహలక్ష్మి స్వర్ణ కంకణం" పురస్కారాన్ని స్వీకరించారు.

### వీరి పై పరిశోధనలు

ఇల్లివందుల సరస్వతీదేవి సాహిత్య కృషిపై శాస్త్రీయ పరిశోధన మొదలైన మొదటి ప్రామాణిక దశగా గుర్తించదగినది ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డా. పి. సుమతి నరేంద్ర గారి మార్గదర్శకత్వంలో సి. హేమ చేసిన ఎం.ఫిల్ పరిశోధన (1993). "ఇల్లివందుల సరస్వతీదేవి జీవితం %–% రచనలు" అనే శీర్షికతో చేసిన ఈ అధ్యయనం ఆమె రచనా వైవిధ్యం, వ్యక్తిత్వం, కాలచిత్రంపై చూపిన ప్రభావాన్ని సంక్షిప్తంగా, అయితే సమగ్రమైన దృక్పథంతో అర్థవంతంగా పరిశీలించింది. ఇక కుటుంబ స్థాయిలో ఆమె కుమారుడు ఇల్లిందల నాగనాథరావు గారు "శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి వైవిధ్య రచనా వ్యాసంగం" అనే శీర్షికతో ఆమె కృషిని ఇ–పుస్తకంగా ప్రచురించడం విశేషం.

డా. ఐ. చిదానందం
తెలుగు అధ్యాపకులు
వెల్దండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
నాగర్ కర్నూల్ జిల్లా
చరవాణి - 8801444335.



# మెంతి ఆకులతో ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా.. తెలిస్తే వెంటనే తినడం మొదలు పెడతారు..!

మెంతులను మనం వంట ఇంటి పోపు దినుసులుగా ఉపయోగిస్తున్నాం. మెంతుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆయుర్వేద ప్రకారం మెంతులకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారు. మెంతులు కేవలం రుచి కోసమే కాక ఔషధంగా కూడా పనిచేస్తాయి. మెంతులను నీటిలో నానబెట్టి తినవచ్చు. లేదా మెంతులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. అలాగే మెంతి గింజల పేస్ట్‌ను తలకు లేదా ముఖానికి ఉపయోగిస్తారు. ఇక కేవలం మెంతులు మాత్రమే కాదు, మెంతి ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇవి కూడా అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. మెంతి ఆకులను కొందరు కూరల్లో వేస్తుంటారు. దీంతో కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే మెంతి ఆకులను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఆకులతో కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి.. మెంతి ఆకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేందుకు దోహదం చేస్తుంది. తీవ్రమైన మలబద్దకం ఉన్నా సరే రోజూ మెంతి ఆకులను ఉడకబెట్టి తింటుంటే తగ్గిపోతుంది. మెంతి ఆకులను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మెంతి ఆకుల్లో ఉండే ఫైబర్ మన జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే కడుపు ఉబ్బరం, అజీర్తి, ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ వంటి సమస్యలను మెంతి ఆకులు తగ్గిస్తాయి. ఈ ఆకులను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మెంతి ఆకుల జ్యూస్‌ను ఉదయం తాగుతుంటే కొవ్వును కరిగించుకోవచ్చు. దీంతో బరువు కూడా తగ్గుతారు.

షుగర్ వ్యాధికి..మెంతులను తినడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుందన్న సంగతి తెలిసిందే. అయితే మెంతులు చాలా చేదుగా ఉంటాయి. కనుక వీటిని అందరూ తినలేరు. అలాంటి వారు మెంతి ఆకులను తినవచ్చు. ఇవి కూడా చేదుగానే ఉంటాయి. కానీ మెంతులతో పోలిస్తే వాటి ఆకులు కాస్త తక్కువ చేదుగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకులను తినవచ్చు. వీటిని రసం తీసి తాగవచ్చు. లేదా కూరగా అయినా వండుకుని తరచూ తినవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి మెంతి ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. మెంతి ఆకులు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

గుండె ఆరోగ్యానికి..మెంతి ఆకుల్లో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు తరచూ మెంతి ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

ఈ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. మెంతి ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని సైతం మెరుగు పరుస్తాయి. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, జ్వరం నుంచి బయట పడవచ్చు. ఇలా మెంతి ఆకులను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో రోజూ ఉడకబెట్టి తినాలి. లేదా రసం అయినా తాగవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

# ఇంగువను రోజూ వంటల్లో వాడితే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా..? ఆశ్చర్యపోతారు..!



దేశంలో అనేక రాష్ట్రాలకు చెందిన వారు ఇంగువను తమ వంటల్లో వేస్తుంటారు. ఇంగువను వేయడం వల్ల కూరలకు చక్కని వాసన, రుచి వస్తాయి. ముఖ్యంగా పులిహోర, చారు వంటివి చేసినప్పుడు కచ్చితంగా ఇంగువను వేస్తారు. అయితే ఆయుర్వేద ప్రకారం ఇంగువ అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని పలు ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. ఇంగువతో పలు వ్యాధులను కూడా నయం చేసుకోవచ్చు. వంటల్లో ఇంగువను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. ఇంగువలో పలు ముఖ్యమైన సమ్మేళనాలుఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన లాభాలను అందిస్తాయి.

జీర్ణ వ్యవస్థకు..ఇంగువను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు ఇంగువను ఆహారంలో భాగం చేసుకుంటే ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే ఇంగులో ఉండే కార్మినేటివ్ గుణాలు జీర్ణ వ్యవస్థలో పేరుకుపోయిన వ్యర్థాలను బయటకు పంపుతాయి. గ్యాస్‌ను బయటకు వెళ్లేలా చేస్తాయి. ఇంగువ యాంటీ స్పాస్మోడిక్ లక్షణాలను కలిగి ఉంటుంది. అంటే కడుపు నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అజీర్తి కారణంగా వచ్చే నొప్పితోపాటు కడుపు ఉబ్బరం, గ్యాస్, ఐబీఎస్ వంటి సమస్యల కారణంగా వచ్చే పొట్ట నొప్పి నుంచి కూడా ఇంగువ ఉపశమనాన్ని అందిస్తుంది. ఇంగువను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. శ్వాసకోశ వ్యవస్థకు..ఇంగువ శ్వాకోస వ్యవస్థను సైతం ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని సహాయంతో దగ్గు, జలుబును తగ్గించుకోవచ్చు. ముక్కు దిబ్బడ నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా ఉన్నవారు కూడా కూరల్లో ఇంగువను వాడుతుంటే ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా ఆడుతుంది. ఆస్తమా నుంచి బయట పడవచ్చు. ఇంగువలో ఫినోలిక్ సమ్మేళనాలు, బయో యాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఇంగువను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు ఉన్నవారికి ఇంగువ ఎంతగానో మేలు చేస్తుంది. గుండె ఆరోగ్యానికి..ఇంగువలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫినోలిక్ సమ్మేళనాలతోపాటు టానిన్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించేందుకు సహాయం చేస్తాయి. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, టైప్ 2 డయాబెటిస్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఇంగువను ఆహారంలో భాగం చేసుకుంటే బీపీ తగ్గుతుందని తేలింది. ఇంగువలో కౌమరిన్స్ అని పిలవబడే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. అలాగే రక్త నాళాల్లో క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఇలా ఇంగువతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి కనుక దీన్ని వంటల్లో కచ్చితంగా ఉపయోగించాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులను ఖండించండి..





## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

### ఇజ్రాయిల్ దిష్టి బొమ్మ దగ్ధం ..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (అక్షరంన్యూస్)**

ఇరాన్ పై ఇజ్రాయేలు చేస్తున్న దాడులను ఖండిస్తూ సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షతన ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను దగ్నం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇరాన్ పై ఇజ్రాయిల్ దాడులను సిపిఎం ఖమ్మం జిలాకమిటీ తీవ్రంగా ఖండిస్తోందని తక్షణమే ఇజ్రాయిల్ మిలిటరీలను ఆపాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ చట్టాలను ఒప్పందాలను ఉల్లంఘిస్తూ తన ఇష్టం వచ్చినట్లుగా ఇరాన్ ఇజ్రాయిల్ పై దాడులు చేస్తుందని వాటిని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. యావత్ పచ్చిమాస్య ప్రాంతాలపై ఇజ్రాయిల్ గుత్తాధిపతి అని సాధించడం కోసమే ఈ దాడులను చేస్తోందని ఇది ప్రత్యక్షంగా నిన్న చేసినటువంటి దాడితో అర్థమవుతుందని తెలియజేశారు. ఈ దాడులకు పరోక్షంగానో ప్రత్యక్షంగానో అమెరికా మద్దతు ప్రకటిస్తుందని అమెరికా మద్దతు లేకుండా ఇలాంటి దాడులను చేయడానికి ఇజ్రాయిల్ కూడా ముందుకు రాదని తక్షణమే ఇలాంటి వైఖరిను విడనాడాలని అన్నారు. ప్రపంచంలో దేశాలన్నీ ఈ దాడులను ఖండించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు నాయకులు, డివిజన్ కమిటీ సభ్యులు ఎస్.కె మీరా సాహెబ్, దొంగల తిరుపతిరావు, బోడపట్ల సుదర్శన్, భూక్య శ్రీనివాసరావు, నాగుల్ మీరా, నర్రా రమేష్, జే వెంకన్న బాబు, భద్రం, గాలి వెంకటాద్రి, హిమామ్, కూరపాటి శ్రీను నాయకులు వీరబాబు, నాగేశ్వరరావు, కుమారి, బిక్షం, రెడ్డి, హుస్సేన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు తేజావత్ బాలాజీ నాయ నాయక్ దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన..జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు









బిజెపి శ్రేణులు. కార్యకర్తలు అభిమానులు ఘన నివాళి..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ 14/ తల్లాడ (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గిరిజన మోర్చా జిల్లా నాయకులు తేజావత్ బాలాజీ నాయ నాయక్ దశదిన కార్యక్రమం శనివారం అంజనాపురంలో వారి స్వగృహము నందు జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీతల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమస్మరణ సభలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావుజిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు రాష్ట్రకిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి చిలుకూరి రమేష్ నాయకులు పాల్గొని నివాళులర్పించడం జరిగినది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులైన తేజావత్ బాలాజీ నాయక్ మరణం భారతీయ జనతా పార్టీకి ఎంతో తీరని లోటని ఎదుగుతున్న
కాలంలో ఒదిగిపోయిన వీరుడు మా బాలాజీ
అని గత మూడు దశాబ్దాల కాలం నుండి కాషాయపు నీడలోనే ఉన్నాడని పార్టీకి ఎనలేని సేవలు చేశారని పార్టీ ఎదుగుదలకుఎంతగానో కృషి చేశారని వారు తల్లాడ మండలమే కాకుండా జిల్లా వ్యాప్తంగా గిరిజన సమస్యలపై పోరాటం చేసి వారి హక్కులను సాధించడంలో విజయం సాధించారని ఈ మండలంలో రైతాంగ, గిరిజన, స్థానిక ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి సమస్యల సాధనలో ముందుండి పోరాడిన వీరుడని వారి సేవలు అనిర్వచనీయమని వారి లేని లోటు మా పార్టీకి ఎంతో తీరనిలోటని వారు చూపిన బాటలో మేమంతా పయనిస్తామని వారి ఆశయ సాధన కోసం మేమంతా సైనికుల పనిచేస్తామని వారి కుటుంబానికి భాజపా అండదండలుగా ఉంటుందని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు సీనియర్ నాయకులు ఆపతి వెంకట రామారావు నలగట్ల ప్రవీణ్ కుమార్ బండారునరేష్ కల్లూరు మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ వేంసూరు మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి నాయకులు మట్టా ప్రసాద్ మాజీ ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్ రావు గిరిజన మోర్చా అధ్యక్షులు రవి రాథోడ్ గిరిజన మోర్చా నాయకులుగుగులోతు నాగేశ్వరరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు గాద కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ గౌడ్ నాయకులు మట్ట ప్రసాద్ సంగీతంసాయి చంద్ వజ్రాల వేమారెడ్డి వాడవల్లినాగేశ్వరరావు చల్లా నరేష్ తమ్మిశెట్టి కృష్ణ కటికి నరసింహారావువేము అశోక్ ఉదయగిరి రామారావు అనిల్ మోహన్రెడ్డి యద్దనపూడి శ్రీనివాస్ వేముల వెంకటరామయ్య చిట్టెం నరసింహారావుఎల్లంకి వెంకటేశ్వర్లు దశరథ్ నాయక్పానుగంటి కృష్ణయ్య నాగేశ్వరరావు చిన్న వెంకటేశ్వర్లు వెంకటరామిరెడ్డి జరపర నాగులు జాల అప్పారావు రవితేజ ఇంకా పలువురు భాజపా నాయకులు గ్రామస్తులు బంధుమిత్రులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## వైరా ఎస్.ఐ. పి రామారావుని కలిసిన హ్యూమన్ రైట్స్ సొసైటీ బృందం...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా ఎస్ ఐ. రామారావును హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం ఈ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రతి మండల కేంద్రం లో ఆశా కార్యకర్తలకు, డ్వాక్రా మహిళలకు, అంగన్వాడీ టీచర్ లకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు, హైస్కూల్ విద్యార్థులకు మానవ హక్కులు - చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని. ఎస్. ఐ. రామారావుకి వివరించారు. ఈ సందర్బంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా చేస్తున్న కార్యక్రమాల ఆల్బమ్ ను ఎస్ ఐ చూసి సభ్యులను అభినందించారు.నాకు కూడా సామాజిక కార్యక్రమాలంటే ఇష్టమని, మీరు చేసే కార్యక్రమాలలో అవకాశం చూసుకొని తప్పనిసరిగా పాల్గొంటానని ఆయన అన్నారు. సమాజంలో ఎక్కువగా సీనియర్ సిటిజెన్ యాక్ట్ పై అవగాహన కల్పించాలని వారు సూచించారు. అనంతరంఎస్ ఐ రామారావుని హ్యూమన్ రైట్స్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, సహ వ్యవస్థాపకులు ఆదూరి మణి, వైరా మండల అధ్యక్షురాలు బుడిగి సునీత పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) యూనియన్ కమిటీలో పలువురికి చోటు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 14 అక్షరం న్యూస్:**

పెద్దపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ప్రెస్ క్లబ్ యూనియన్ కమిటీలో పలువురికి చోటు లభించింది. పెద్ద పల్లి జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా యూనియన్ ఎన్నికలలో గోదావరిఖని మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులుగా మాల్లోజుల.వంశీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ నుండి జిల్లా సంయుక్త కార్యదర్శిగా జబ్బర్ ఖాన్, ఈసీ మెంబర్లుగా గాదే బాలు, మల్యాల రమేష్ గౌడ్, రామగిరి (సెంటినరీ కాలనీ) ప్రెస్ క్లబ్ నుండి జిల్లా ఉపాధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శి గా జ్యోతుల ప్రవీణ్, ఈసీ మెంబర్లుగా చింతం కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పివి రావు, బండ సాయి శంకర్,బుర్ర తిరుపతి గౌడ్, చిందం రమేష్, కాపర్తి వెంకటేష్, చిలుకా సురేష్, పోలు మధుకర్,సూత్రం శ్రీధర్ పొన్నం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## హార్మోని కళాకారుడు బొక్క జయరాజుకి పలువురు నివాళి



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా మండలం కోష్టాల గ్రామానికి చెందిన హార్మోని కళాకారుడు బొక్క జయరాజు (82) అనారోగ్యంతో ఇటివల మరణించాడు. శనివరం కోష్టాల గ్రామం లో కళాకారుడు బోక్క జయరాజు దశదిన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జయరాజ్ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బొక్క జయరాజు కూతురు శారదను పరామర్శించి ఓదార్చారు. నివాలి అర్పించిన వారిలో మాజీ ఎంపీపీ కట్టా క్రీష్ణార్జునరావు,మాజీ సర్పంచ్ బట్ట పెద్ద భద్రయ్య ,దొడ్డ సుధాకర్ తదితరులు ఉన్నారు.

## బొగ్గు దొంగతనంపై ఎన్టిపిసి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

**జ్యోతి నగర్ ఎంపిటిసి జోన్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండంకు వెళ్లే బొగ్గులోడు రైలు నుంచి దొంగతనం చేస్తున్న పలువురిపై కేసు నమోదు చేశామని ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్కిరణ్ తెలిపారు. శనివారం సాయంత్రం అందాజ నాలుగు గంటల సమయంలో ఎలకలపల్లి గేట్ కి చెందిన వకులాభరణం శ్రీనుఏకుంటి శ్రీను అనే వ్యక్తి మరికొంతమందితో కలిసి లక్ష్మీపురం శివారులోని మోషన్ వే బ్రిడ్జి ఏరియాలో ఎన్టిపిసి వైపు వెళ్లే బొగ్గు లోడు రైల్లో నుండి బొగ్గు దొంగలించి దానిని ట్రాక్టర్లో మరియు బోలోరే వాహనాల్లో లో లోడ్ చేసుకొని తీసుకువెళ్తుండగా సిఐఎస్ఎఫ్ పోలీస్ వారు పట్టుకొని రూ 30000 విలువ గల దాదాపు ఆరు టన్నుల బొగ్గు ట్రాక్టర్ మరియు బొలెరో వాహనాలు పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి, హేమంత్ భిమ్సెన్ షిండే, ఎన్టిపిసి ఏజీఎం ఫిర్యాదు మేరకు ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## మాజీ జడ్పీటీసీ జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూన్ 14:**

రఘునాథపల్లి తాజామాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్(మణికంఠ) జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా మండల కె%శీ%ద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రాథమిక, ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రైల్వే స్టేషన్ సమీపంలోని చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్ అన్న యువసేన ఎండీ రహీం, మల్కాపురం అన్వేష్ గౌడ్, ద్యావరా రాజు (జికేఆర్), పెర్నె ప్రసాద్, పెర్నె లెనిన్, ఎండీ జాహింగీర్, కర్మి కొండ ప్రదీప్, కాదునూరి శశి కుమార్, పెర్నె నాగరాజు, చింతకింది రవి మదన్, సురుగు రాజు, కార్మికొండ నాగరాజు, బర్లకాడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జోన్ చైర్మన్ గా కూరెల్లి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 14:**

జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జోన్ చైర్మన్ గా కూరెల్లి వేద కుమార్ ను నియమించినట్లు మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన జోన్ చైర్మన్ పదవి కాళీ అయిన సందర్భంగా రఘునాథ్ పల్లి మండల కేంద్రంకు చెందిన కూరెల్లి వేద కుమార్ ను మహాసభలోకి ఆహ్వానిస్తూ శాలువాతో సత్కరించి జోన్ చైర్మన్ గా నియామక పత్రము అందచేశారు.అనంతరం కూరెల్ల వేద కుమార్ స్పందిస్తూ అప్పజెప్పిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ అన్ని విషయాలలో అవగాహన పెంచుకొని వైశ్య మహాసభ పేరు ప్రతిష్టలు పెంపొందే విధంగా ప్రయత్నిస్తానని, నా శాయశక్తుల శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునికి, బృందానికి కృతజ్ఞతలు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు కోశాధికారి బేజుగం బిక్షపతి రీజన్ చైర్మన్ పడకంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబం కి ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన బాణోత్ మంజుల మదన్ లాల్..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ 14/ వైరా (అక్షరంన్యూస్)**

ఇటీవల వైరా శాంతినగర్ కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎక్కిరాల వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు మృతి చెందారు. వెంకటేశ్వర్లుకు బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం కలిగి ఉండటంతో పార్టీ 2 లక్షలు ఇన్సూరెన్స్ చెక్కును మంజూరు చేసింది. శనివారం ఆ చెక్కును ఖమ్మం లో స్వర్గీయ వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ నివాసం నందు బాణోత్ మదన్ లాల్ సతీమణి బాణోత్ మంజుల మదన్ లాల్ బాధిత కుటుంబ సభ్యులకు 2 లక్షల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, కొత్తా వెంకటేశ్వరావు,కిలరి కిరణ్,అప్పం సురేష్,మేదరమేట్ల రాము,తన్నీరు కిషోర్, అదూరీ ప్రేమ్ కూమర్,నల్లబొలు వెంకట రెడ్డి తదితరులు ఉన్నారు.



# వికసిత్ భారత్' సంకల్పంతో బీజేపీ ప్రజాసేవలో ముందంజ...







## దేశ అభివృద్ధిలో ప్రధాని మోదీ నాయకత్వం విశిష్టం...
## ప్రతి వర్గానికి న్యాయం .. కేంద్ర పాలన లక్ష్యం...
## రికార్డు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు...
## భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (అక్షరంన్యూస్)**

దేశ అభివృద్ధిలో బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలు, 'వికసిత్ భారత్' లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం వేగంగా ముందుకు సాగుతోందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తెలిపారు. శనివారం నాడు నెలకొండపల్లి మండలంలో నిర్వహించిన వికసిత్ భారత్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయని, సేవే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని వివరించారు. దేశానికి మరింత శక్తి చేకూర్చే విధంగా 'వికసిత్ భారత్' కోసం కేంద్రం తీసుకుంటున్న చర్యలు ప్రతిఫలిస్తున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతరిక్ష రంగంలో భారత్ ఘనతలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయని, ఒకే రాకెట్ ద్వారా 104 ఉపగ్రహాలు ప్రయోగించి ప్రపంచ రికార్డు సాధించిన ఘనత ఇస్రోకి దక్కిందన్నారు. అలాగే దేశంలో మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్ అయిన విక్రం ఎస్ ప్రయోగం దేశ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా ద్వారా లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా నిధులు జమయ్యేలా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 744 లక్షల కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారులకు చేరినట్టు పేర్కొన్నారు. దీనివల్ల మధ్యవర్తిత్వం



తొలగిపోయి, దాదాపు 23 లక్షల కోట్ల రూపాయల నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకున్నామని వివరించారు.

అలాగే, దేశం మొత్తం 5జీ నెట్‌వర్క్‌తో కనెక్ట్ అయిందని, 99.6% జిల్లాల్లో 5జీ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇది భారత్‌ను టెక్నాలజీలో శక్తిగా నిలిపే మరో ఘట్టమని పేర్కొన్నారు. అయోధ్య రామమందిరం నిర్మాణం దేశ హిందూ సంస్కృతికి పునరుజ్జీవనం తెచ్చిందని, కాశీ విశ్వనాథ్ కారిడార్, మహాకాళ్ లోక్ ప్రాజెక్టులతో భక్తి, సాంస్కృతిక ఆధ్యాత్మికతకు కొత్త దిశలు తెరవబడ్డాయని అన్నారు.

ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాట్లకు ముగింపు పలికే విధంగా శాంతి పరిరక్షణ చర్యలు తీసుకున్నామని, అఫ్స్పా చట్టాన్ని 75% ప్రాంతాల్లో ఉపసంహరించామని, ప్రాంతీయ స్థాయిలో శాంతిని నెలకొల్పామని అన్నారు. గిరిజనులకు మద్దతుగా మిషన్ ఆర్గానిక్ వాల్యూచెయిన్ ద్వారా లక్షల మంది ఆదివాసీ రైతులకు శిక్షణ, మార్కెట్ మద్దతు కల్పించామని వివరించారు.
ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 31 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించామని, 4 కోట్ల పేదలకు ఇళ్లను కట్టిచ్చామని, 15 కోట్ల గ్రామీణ కుటుంబాలకు నల్లా కనెక్షన్లు ఇచ్చామని, ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5 లక్షల ఆరోగ్య భీమా కల్పించామని వివరించారు. ఇది పేదలకు ఆరోగ్య భద్రతను కల్పించేందుకు కేంద్రం తీసుకున్న సాహసిక నిర్ణయమన్నారు.

రైతులకు కేంద్రం అండగా నిలుస్తోందని, పంటల కనీస మద్దతు ధరలను పెంచుతూ పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేపట్టామని, పసుపు, పప్పుదినుసుల కొనుగోళ్లలో గత పాలనలతో పోలిస్తే చాలా ఎక్కువగా చెల్లించినట్టు వివరించారు. వ్యవసాయ బీమా పథకం ద్వారా లక్షలాది రైతులకు నష్టపరిహారం అందించామని అన్నారు.

మహిళా శక్తిని ప్రోత్సహించేందుకు నారీ వందన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిందని, మహిళల రాజకీయ హక్కులను చాటేలా 33% రిజర్వేషన్ కల్పించామని తెలిపారు. అలాగే మాతృత్వ సెలవులను 26 వారాలకు పెంచినమాటను గుర్తు చేస్తూ, మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కేంద్రం చట్టపరంగా గౌరవం అందిస్తోందని స్పష్టంచేశారు.

బీజేపీ పాలనలో పారదర్శకత, ప్రజల ఆర్థిక స్థిరత్వం, దేశ భద్రత, వృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని నెల్లూరు కోటేశ్వరరావు స్పష్టం చేశారు. దేశ యువతకు స్వయం ఉపాధిని అందించేందుకు స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. కార్యక్రమానికి బీజేపీ నేతలు మున్నా రవికుమార్, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రవీందర్, ఉపేందర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మధిర కోర్టులో జరిగిన జాతీయ మెగా లోకాదాలత్ లో 529 కేసులు పరిష్కారం

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (అక్షరంన్యూస్)**

మధిర కోర్టులో సీనియర్ సివిల్ జడ్జ్ మరియు న్యాయ సేవా అధికార సంస్థ చైర్పర్సన్ శ్రీమతి ఎన్ ప్రశాంతి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో మధిర కోర్టు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దీప్తి వేముల అధ్యక్షతన జరిగిన బెంచ్ లో కేసులు పరిష్కారం అయ్యాయి .వివరాలు ఇలా ఉన్నాయి .మధిర ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో 289కేసులు పరిష్కారం కాగా 1,32,900జరిమానా విధించారు .అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి పరిధిలో 240 కేసులు పరిష్కారంకాగా 3,86,800జరిమానా విధించారు .ఈ సందర్భంగా న్యాయమూర్తి ముద్దాయిలకు విధించిన జరిమానాల్లో నుండి కొంత మొత్తాన్ని బాధితులకు అందేలాగా ఏర్పాటు చేశారు .
ఈ విషయమై భాదితులు ,న్యాయవాదులు పోలీసులు హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా మాట్లాడిన మధిర కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్ ప్రశాంతి మాట్లాడుతూ కక్షిదారులు క్షణికావేశంలో చేసినటువంటి నేరాలలో పునరాలోచన చేసి రాజీపడటం వల్ల ఇరుపక్షాలు న్యాయం పొందినట్టు అవుతుందని, అనవసరపు పట్టింపులకు పోయి కేసులను జటిలం చేసుకోవద్దని ఉద్బోధించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాన జూనియర్ సివిల్ జడ్జిశ్రీమతి దీప్తి వేముల మాట్లాడుతూ భాదితులు ,ముద్దాయిలు ఒక అవగాహనకి వచ్చి రాజీ పడినట్లయితే అది రాజమార్గం అవుతుందని ,రాజీ పడడం అంటే ఓడిపోవడం కాదని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా క్రిమినల్ కేసులలో విధించే జరిమానాలో కొంత మొత్తాన్ని బాధితులకు అందజేసే విధంగా అవార్డులు తయారుచేసి బాధితులకు అందజేయడం కొత్త వరవడి ని సృష్టించింది .దీని వల్ల బాధితులకు ఎంతో కొంత న్యాయం చేసినట్లు అవుతుందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సీనియర్



సివిల్ జడ్జి శ్రీమతి అండ్ ప్రశాంతి చేతుల మీద అవార్డులు కాపీలు అందజేశారు .ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం అబ్రహాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు,ఏపీపీజే భద్రయ్య, మధిర పట్టణ సిఐ రమేష్ ,ఎస్సై చంద్రశేఖర్ ,బ్యాంక్ అధికారులు పోలీస్ సిబ్బంది ,కోర్టు సిబ్బందితో పాటు న్యాయవాదులు గణనీయంగా పాల్గొన్నారు..

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎంఎల్ కోర్సు బోధనకు ఉపాధ్యాయుల నియామకం

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూన్ 14:**



మండలంలోని ఖిలాషాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని ఎంఎల్ కోర్సు ఇంటర్మీడియట్లో ఇంగ్లీష్, మెడికల్ ల్యాబ్ టెక్నిషయన్ కు సంబంధించి తాత్కాలికంగా గంటల ప్రాతిపదికన బోధించ టకు ఆసక్తి గల మహిళ అభ్యర్థులు కావాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జి.హేమలత తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 16న ఉదయం 10 గంటలకు డెమో ఇవ్వడం కోసం ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె కోరారు. అభ్యర్థులు ఇంగ్లీష్ బోధించుటకు ఎంఏ ఇంగ్లీష్, బీఈడీలో 60 శాతం మార్కులు ఉండాలని, మెడికల్ ల్యాబ్ టెక్నికల్ బోధించుటకు ఎం డి పాతాలజీ, మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ లేక ఎంఎస్సీ మైక్రో బయోలజీ, బయో కెమిస్ట్రీ, ఎంఎల్టి, బిఫార్మసీ, ఎంఎస్సీ జెనెటిక్స్, ఎంబిబిఎస్, బిహెచ్ఎంఎస్, పిజిడి క్లినికల్ బయో కెమిస్ట్రీ అర్హత కలిగి ఉండాలని, వేతనం నెలకు రూ.23 వేలు. గంటల ప్రాతిపదికన ఒక సంవత్సర కాలం పని చేయాల్సిన అవసరం ఉంటుందని, జనగామ జిల్లాకు చెందిన వారు మా త్రమే అర్హులని, వివరాలకు 9666930586 ఫోన్ నెంబర్ను సంప్రదించగలరని స్పెషల్ ఆఫీసర్ హేమలత తెలిపారు.

# మెగా బడిబాట ర్యాలీ విజయవంతం చేయండి

**ఓదెల/ పెద్దపల్లి జూన్14(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రంలో మంగళవారం తాసిల్దార్ కార్యాలయం నుండి ఓదెల గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వరకు మెగా బడిబాట ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ వై రమేష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలలో అనేక ఉపాధ్యాయులు అడ్మిషన్ చేయడం కోసం మెగా బడిబాట భారీ ర్యాలీ మంగళవారం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మరియు, జిల్లా కలెక్టర్ కోయా శ్రీహర్ష మరియు జిల్లా డిఈఓ , మండల స్థాయి అధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇంతకుముందు వివిధ స్థాయిలలో ప్రాతినిథ్యం వహించిన ఎక్స్ ప్రజా ప్రతినిధులు,ఎక్స్ సర్పంచులు, విద్యావేత్తలు, మండలంలోని ఐకెపి మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు యువతీ యువకులు, ప్రజలు, పత్రికా విలేకరులు ,మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఈఓ వై రమేష్ కోరార

# 48వ డివిజన్ మున్నూరు కాపు నూతన అధ్యక్ష , కార్యదర్శులుగా ఎంపిక..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (అక్షరంన్యూస్)**



ఖమ్మం సారథినగర్ పరిధిలోని మున్నూరుకాపు సభ్యులను మాజీ కార్పొరేటర్ శ్రీ తోట రామరావు నివాసంలో మున్నూరు కాపు రాష్ట్ర ఉపాదక్షులు ఆకుల గాంధీ సమక్షంలో 48వ డివిజన్ మున్నూరు కాపు అధ్యక్షులుగా శాభాసు వెంకట రమణ , కార్యదర్శి గా ఆకుల సత్యనారాయణ ( సత్యం) లను ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా అధ్యక్ష , కార్యదర్శి లను రాకం శ్యామ్ బాబు , విప్ప వేణు , వెంకట నరసయ్య , ప్రభాకర్ , రాధాకృష్ణ , రవికిషోర్ , వెంకటప్పయ్య , వీరాస్వామి , నర్సింహరావు , నాంచారయ్య లు అభినందనలు తెలియజేశారు .

# కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను బిగించి ఎస్ సీ కాలనీ వాసుల ఇబ్బందిని తొలగించండి

**ఓదెల/ పెద్దపల్లి జూన్14(అక్షరం న్యూస్ )**



అధిక లోడ్ వల్ల ట్రాన్స్ఫార్మర్ పై వేటు పడి తరచుగా ఎస్సీ కాలనీ వాసులకు కరెంటు ఇబ్బంది ఎదురవుతుందని దీని ద్వారా అనేక రాత్రులు కరెంటు లేక ఇబ్బంది పడుతున్నామని దీనిద్వారా అనేక కీటకాలు తేలు పాములు ఇళ్లలోకి చేరి ఎస్సీ కాలనీలో వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి అదనంగా ట్రాన్స్ఫార్మర్ బిగించి ఎస్సీ కాలనీవాసుల ఇబ్బందులు తొలగించాలని పల్లె రాకేష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూఓదెల మండలం ఉప్పరపల్లె గ్రామంలో తేలికపాటి గాలికి చిన్న వర్షానికి మాటిమాటికి ఎస్సీ కాలనీలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఫీజు కొట్టేస్తు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది కాలనీ వాసులకి విద్యుత్ సమస్య వలన కంటి నిండా కునుకు లేకుండా రాత్రిళ్ళు చిన్న పిల్లలు, విద్యార్థులకి ఆటంకం ఏర్పడుతుంది. రాత్రిపూట కరెంటు లేకపోవడంతో ఇళ్లల్లోకి కీటకాలు పాములు తేలు చేరి కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఈ నేపథ్యంలో గ్రామ యువకులు ఫీజు వైరు వేస్తున్నప్పటికీ అధిక లోడుతో ట్రాన్స్ ఫార్మర్ మాటిమాటికి కొట్టిస్తుంది ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది తక్షణమే మా గ్రామ సమస్యని కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను బిగించి మా సమస్యకు పరిష్కారం చూపించగలరు.. గ్రామ యువకులు పల్లె రాకేష్ అధికారులను కోరారు

# నూతన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టిని శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి నిన్న బాధ్యతలు స్వీకరించి శనివారం హైదరాబాద్ లోని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన మంత్రివర్యులు





# నేడు తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో జై బాపు.... జై భీమ్... జై సంవిధన్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (అక్షరంన్యూస్)**

జై బాపు... జై భీమ్... జై సంవిధన్ కార్యక్రమం ఈ నెల 15వ తేదీ ఆదివారం (నేడు) సాయంత్రం నాలుగు గంటలకు తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ హాజరు కానున్నారు. కావున తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కోరారు.

# ఘనంగా వీరంశెట్టి పెళ్లిరోజు వేడుకలు..

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14/ వైరా (అక్షరంన్యూస్)**

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వీరంశెట్టి సీతారాములు దుర్గ భవాని దంపతులపెళ్లి రోజు రేచర్ల బజార్ నందు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వీరంశెట్టి సీతారాములకు పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి, రేచర్ల నాగేశ్వరావు, రేచర్ల సత్యంతో పాటు పలువురు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మున్నూరు కాపు సభ్యులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవలు అభినం దనీయం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి: డా సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్**
**కామారెడ్డి జిల్లా రక్తదాతల సమూహ అధ్య క్షుడు మొహమ్మద్ జమీల్ అహ్మద్ కు ఘ న సన్మానం**





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్14/అక్షరం న్యూస్:**

రక్తదాతల సేవలు అభినం దనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సిహెచ్ విఆర్ఆర్ వరప్రసాద్ అన్నా రు శనివారంప్రపంచ రక్తదాతల దినోత్సవా న్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జూనియర్ యూత్ విభాగం ఆధ్వ ర్యంలో ఆర్కే డిగ్రీ పీజీ కళాశాలలో నిర్వ హించిన ఉత్తమ రక్తదాతల పురస్కారాల అభినందనసన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆర్ కే క ళాశాల ఎన్ సి సి విద్యార్థులు ఆయనకు గౌరవ వందనంతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సిహెచ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్ జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నా గరాణి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాత లు చేస్తున్న సేవాకార్యక్రమాలు అభినంద నీయమని తక్కువ సమయంలోనే తలసే మియా చిన్నారుల కోసం మూడువేలయూ నిట్ల రక్తాన్ని సేకరించడం సామాన్యమైన వి షయం కాదని ఆపదలో ఉన్న వారికి సకా లంలో రక్తాన్నిఅందజేస్తూ తలసేమియా చి న్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించారురక్తదానంచేయడానికియు వత ముందుకు రావాలనిరక్తదానం పట్ల ఉ న్న అపోహలను విడనాడాలని అన్నారు అనంతరం ప్రముఖ సామాజిక సేవకులు సర్వ్ నీడి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు గౌతమ్ మాట్లాడుతూ రక్తదానం చేయాలం టే మంచి మనసు ఉండాలనిమానవత్వం ఉన్న వ్యక్తులు మాత్రమే రక్తదానానికి ముం దుకు వస్తారనిఅలాంటిరక్తదాతలకు కామా రెడ్డి జిల్లాలో కొదవలేదని అన్నారురక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నందుకు కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులందరికీ అభి నందనలు తెలిపారు సంవత్సర కాలంలో 3'4 సార్లు రక్తదానం చేసిన 24 మందితో పాటు ఇప్పటివరకు 29 సార్లు రక్తదానం చే సిన కామారెడ్డి జిల్లా రక్తదాతల సమూహ అధ్యక్షుడు తాడ్వాయి మండల కేంద్రంలో ని సంగోజివాడి ప్రభుత్వ పాఠశాలలో ఉపా ధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఎల్లా రెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన మొహమ్మద్ జమీల్ అహ్మద్ ను ప్రత్యేకంగా అభినందిం చిశాలువాతోసన్మానించారుఈ కార్యక్ర మంలో ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి కామారెడ్డిబార్ అసోసియేషన్ అధ్యక్షు డునందరమేష్ కామారెడ్డిరక్తదాతలసమూ హ అధ్యక్షుడు మొహమ్మద్ జమీల్ అహ్మ ద్ ఉపాధ్యక్షుడు వెంకటరమణ నవీన్ ప్రి న్సిపాల్ లు గోవర్ధన్ రెడ్డిశంకర్ మోతే రా జిరెడ్డిశివకృష్ణఅంజల్ రెడ్డి అవార్డు గ్రహీత లు తదితరులు పాల్గొన్నారు

# లోక్ అదాలత్‌లో అధిక కేసులు పరిష్కరించడానికి కృషి చేయాలి

**ఎల్లారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి: సుష్మ**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 14/అక్షరంన్యూస్:**

లోక్ అదాలత్ వ్యవహారా లు సజావుగా సాగేందుకు అవసరమైన చ ర్యలపై శనివారం ఎల్లారెడ్డి కోర్టులో జూని యర్ సివిల్ జడ్జి సుష్మ అధ్యక్షతన పోలీస్ ఎక్సైజ్ తదితర శాఖలఅధికారులతో సమ న్వయసమావేశాన్నినిర్వహించారుఈ సం దర్భంగా ఆమెమాట్లాడుతూ కేసుల ఫైలు పోలీసు కోర్టు సిబ్బంది సమన్వయంతో త గిన విధంగా ఉండేలా సిఫారసు చేశారు ప్ర జలకు లోక్ అదాలత్ పై అవగాహన కల్పిం చి అధికకేసులు పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారుఈ సమావేశంలో న్యాయవాదులుఎల్లారెడ్డి డిఎస్పి ఎస్ శ్రీని వాస రావు సీఐ బి రవీందర్ నాయక్ ఎక్సై జ్ సిఐ మొహమ్మద్ షాకీర్ అహ్మద్ ఎల్లా రెడ్డి పట్టణ ఎస్ ఐ బి మహేష్ లింగంపేట్ ఎస్ ఐ వెంకట్ రావు నాగిరెడ్డిపేట్ ఎస్ ఐ మల్లారెడ్డి న్యాయవాదులు సాయిప్రకాష్ దే శ్ పాండే సతీష్ కుమార్ పద్మ పండరి నా మశ్రీకాంత్ నాగంసాయిబాబా కోర్టు సిబ్బం ది కోర్టు పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు తదిత రులు పాల్గొన్నారు

# విజయవంతమైన లోక్ అదాలత్

## 322 కేసుల పరిష్కారం




**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జూన్14/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి కోర్టు భవన సము దాయంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ విజయవంతమైందిమొత్తం 322 కేసులు పరిష్కారం అయ్యాయి జూనియర్ సివిల్ జడ్జి సుష్మ ఆధ్వర్యంలో సివిల్ తగా దాలు1 క్రిమినల్ కేసులు 28 నేరాన్ని ఒప్పు కున్నవి 3 ఎక్సైజ్ కేసులు7 చెక్ బోన్స్ కేసు 1 పిటి కేసులు 258 బ్యాంకు తగాదా కేసు లు16 సైబర్ నేరాలు8 మొత్తం 322 కేసుల కు సంబంధించి రూ:7,39,149 పరిష్కరిం చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలోడిఎస్పి ఎస్ శ్రీనివాసరావు సిఐ రవీందర్ నాయక్ ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ ఎల్లారెడ్డి ఎస్సై బి మహేష్ లింగంపేట ఎస్సైవెంకట్రావు నా గిరెడ్డిపేటఎస్సైమల్లారెడ్డి న్యాయవాదులు సాయి ప్రకాష్ దేశ్ పాండే సతీష్ కుమార్ పద్మ పండరినామశ్రీకాంత్ నాగంసాయి బా బా కోర్టుసిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పిల్లల సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా పిల్లలకు టీషర్టులు స్పాన్సర్ చేసిన వ్యాపారస్తులు..

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 14 / అక్షరం న్యూస్ - :**

సమ్మర్ క్యాంపు పూర్తయిన సందర్భంగా సమ్మర్ క్యాంపుకు అథ్లెటిక్స్ లో పాల్గొన్న పిల్లలకు కోచ్ రియాజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో రామవరం కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మోటార్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ (సి.ఐ) సుధాకర్ రావు లు పాల్గొన్నారు, అనంతరం రామవరం ప్రముఖ వ్యాపారస్తులు నజీర్ (నజీర్ క్లాత్ స్టోర్), జాకీర్ (కిరాణం), సుభాష్ ల ప్రోత్సాహంతో టీషర్ట్ లు స్పాన్సర్ చేయడం జరిగింది, సమ్మర్ క్యాంపు లో పాల్గొన్న అథ్లెటిక్స్ పిల్లలందరికీ ముఖ్య అతిథులు టీషర్టు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా క్రీడాకారుల అధికారి మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా గ్రామాలలో పిల్లలకు సమ్మర్ క్యాంపు ద్వారా కోచింగ్ ఇచ్చిప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందని కొత్తగూడెం, రామవరం ఏరియాలోనే ఎక్కువ మంది పిల్లలు ఉన్నారని దీనికి కృషి చేసిన సీనియర్ కోచ్ మల్లికార్జున్, జూనియర్ కోచ్ రియాజ్ పాష ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీదర్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ బాబ్జి, మాటపర్తి రమేష్, సిపిఐ మాజీ ఫ్లోర్ లీడర్ జమలయ్య, మాజీ కౌన్సిలర్ పద్మ, వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమాని కి వ్యాఖ్యతగా ఎం.డి.అబ్దుల్ సత్తార్ పాష, నిర్వహించారు, ఈ కార్యక్రమం లో ప్రముఖులు నాయకులు ఎండి నజీర్, జానీ పాష, హరి సింగ్, దోమ్మేటి నాగేశ్వరరావు, హఫీజుద్దీన్, కరీం పాష, మహమ్మద్ ముస్తఫా, ఎండి మజీద్, ఎండి జావిద్, ఎండి రహాన్, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 14/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని కళ్యాణి గ్రామానికి చెందిన గుజ్జరి జగదీ ష్ కు సీఎంఆర్ ఎఫ్ నిధులనుండి60 వేలు మంజూరయ్యాయి జగదీష్ గత ఏడాది ప్ర మాదంలో మరణించినందున అతని భా ర్య బొమ్మని సునీతకు కళ్యాణి గ్రామ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం చెక్కు ను అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఉన్నారు

# రైతుల కోణంలో విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలి......

**రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి**
**కలెక్టరేట్ లో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై కమిటీ సమావేశాన్ని నిర్వహించిన చైర్మన్..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (అక్షరంన్యూస్)**

రైతులకు మేలు చేసే కోణంలో విత్తన చట్టం రూపకల్పనకు సలహాలు అందించాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు.

శనివారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఖమ్మం ఉమ్మడి జిల్లా పరిధిలోని వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు, రైతు సంఘాల ప్రతినిధులతో నిర్వహించారు.

ఈ సందర్భంగా లిరాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూలి నకిలి విత్తనాల కారణంగా రైతులు అనేక నష్టాలు పాలవుతున్నారని, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కలిసి తెలంగాణ రాష్ట్ర పరిధిలో చట్ట ప్రకారం రైతులను ఆదుకునేందుకు విత్తన చట్టం ముసాయిదా బిల్లు తయారు చేసిందని అన్నారు.

విత్తన చట్ట ముసాయిదా బిల్లుపై రైతుల అభిప్రాయాలను తెలుసుకొని, ఎటువంటి అంశాలు చేరిస్తే రైతులకు మేలు జరుగుతుందో తెలుసుకునేందుకు ప్రతి ఉమ్మడి జిల్లా పరిధిలో సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు.

పత్తి, మిర్చి సాగు చేసే రైతులు చాలా కాలంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరగాలనే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. రైతులు లేబుల్ లేని విత్తనాల ప్యాకెట్లు, లూజ్ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు. రైతులు అధికారులతో సమన్వయం చేసుకొని నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కృషి చేయాలని అన్నారు.

లిరైతు సంక్షేమ కమీషన్ సభ్యులు ఆర్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూలి గతంలో రైతు తన విత్తనం ఉత్పత్తి చేసుకొని పంటలు పండించేవారని, నేడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. గతంలో ములుగు జిల్లాలో నకిలీ మొక్కజొన్న విత్తనాల ద్వారా 4 వేల ఎకరాలలో పంట నష్టం జరిగితే రైతులకు 4 కోట్ల రూపాయల పరిహారం సంబంధిత కంపెనీ ద్వారా అందించడం జరిగిందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది జరిగిన రైతు సంక్షేమ కమీషన్ కు ఫిర్యాదు అందిస్తే వారి తరఫున సంపూర్ణ పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు.

గతంలో పేదలు తిన్న ఆహారం నేడు ధనవంతులు తింటున్నారని తెలిపారు. వరి పంటతో పాటు పప్పు దినుసులకు కూడా బోనస్ ఇవ్వాలని కోరారు. గత సంవత్సరం 21 వేలు ఉన్న మిర్చి పంట ఈ సంవత్సరం 12 వేలకు పడిపోయిందని, దీని వల్ల రైతులు నష్టపోయారని తెలిపారు.

కార్యక్రమంలో లిలిన్యాయవాది సునీల్ మాట్లాడుతూ,లి విత్తన చట్టం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదా బిల్లు తయారు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేసిందని అన్నారు. ఒప్పంద వ్యవసాయం పేరిట రకరకాల సాగు జరుగుతోందని అన్నారు. కొత్త చట్టం లో రైతుల కోణంలో ఎటువంటి నిబంధనలు ఉంటే బాగుండాలో సూచనలు అందించాలని అన్నారు. విత్తనాల ప్రకటనలపై రెగ్యులేషన్ ఉండాలని, విత్తన ఉత్పత్తి రైతుల హక్కుల గురించి కూడా చట్టంలో పొందుపర్చాలని అన్నారు.

నాణ్యత లోపాల వల్ల రైతుకు నష్టం కలిగితే పరిహారం పొందే విధానం ఉండాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతు వినియోగదారుడు అవుతారని నష్టపోతే, వినియోగదారుల ఫోరం వెళ్ళవచ్చని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. రైతుకు కలిగిన మానసిక శోభకు కూడా పరిహారం కోరవచ్చని అన్నారు.



లిలిరఘునాథపాలెం గ్రామానికి చెందిన రైతు రఘురాం మాట్లాడుతూలి ప్రైవేట్ కంపెనీలు తీసుకుని వచ్చే విత్తనాల జెనెటిక్స్ పరిశీలించాలని అన్నారు. నష్ట పరిహారం పరిస్థితి రాకుండా చూడాలని, విత్తనాలను పరిశీలించి ధృవీకరణ చేసినవి మాత్రమే రైతులకు అమ్మేలా చూడాలని అన్నారు. విత్తనాల ప్యాకేట్ పై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి స్కాన్ చేస్తే ఎక్కడ పరీక్షించి సర్టిఫై చేశారు వివరాలు వచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు.

లివైరా ప్రాంతానికి చెందిన రైతు బి. రాంబాబు మాట్లాడుతూలి విత్తనాలు ఉత్పత్తి చేసే రైతులకు సంబంధిత కంపెనీలు సరిగ్గా చెల్లింపులు చేయడం లేదని, దీనిపట్ల కూడా విత్తన చట్టంలో పరిష్కారం చూపాలని అన్నారు. కంపెనీలు కొంతమంది ఏజెంట్ లకు డబ్బులు పంపితే రైతులకు పంచకుండా ఉంటున్నారని, విత్తనాల కంపెనీ నుంచి నేరుగా రైతులకు చెల్లింపులు వచ్చేలా చూడాలని అన్నారు.

లిమంచుకొండ ప్రాంతానికి చెందిన రైతు సుధాకర్ మాట్లాడుతూలి రాష్ట్రంలో ఎన్ని విత్తనాల కంపెనీలకు ఆర్ అండ్ డీ సెంటర్ లు ఎక్కడ ఉన్నాయో ఆన్ లైన్ లో వివరాలు అందించాలని, సంబంధిత కంపెనీ విత్తనాలు సరిగ్గా పనిచేయని పక్షంలో కంపెనీ యజమాని, డిస్ట్రిబ్యూటర్ , శాస్త్రవేత్తలపై కేసులు నమోదు చేసేలా చట్టం తయారు చేయాలని అన్నారు.

లిభారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధులు మాట్లాడుతూలి కంపెనీలు వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు విత్తనాలు అందిస్తే పారదర్శకంగా ఉంటుందని అన్నారు. విత్తనాల ఉత్పత్తి కోసం రైతుల దగ్గరికి వస్తున్న మధ్య వర్తుల గుర్తింపు కోసం కలెక్టరేట్ లో ప్రత్యేక రిజిస్ట్రేషన్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట ను కూడా విత్తన చట్టం పరిధిలోకి తీసుకు రావాలని అన్నారు.
కొణిజెర్ల మండల వ్యవసాయ అధికారి నాగార్జున మాట్లాడుతూలి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా చట్టంలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఒప్పందం లేకుండా మొక్కజొన్న పంట వేయవద్దని ప్రచారం చేసినప్పటికీ కొంత మంది రైతులు నమ్మి పంట సాగు చేశారని అన్నారు. కంపెనీ ఏజెంట్లకు ఎటువంటి అర్హత ఉండటం లేదని, దీనిని మార్చాలని అన్నారు.

అనంతరం పలు రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం విత్తనాల విక్రయాల కోసం ప్రత్యేకంగా సాఫ్ట్ వేర్ తయారు చేసి విత్తనాల ప్యాకేట్ సంబంధించి సర్టిఫికెట్ రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. విత్తనాల డిస్టిబ్యూటర్ లు నిబంధనలు పూర్తి స్థాయిలో పాటించేలా కఠిన పర్యవేక్షణ తీసుకుని రావాలని అన్నారు. ఖమ్మం డీలర్ల అసోసియేషన్ ప్రతినిధి మనోహర్ మాట్లాడుతూలి ప్రభుత్వం జారీ చేసిన లైసెన్స్ ఉన్న కంపెనీల నుంచి విత్తనాలు తెచ్చి డీలర్లు అమ్ముకుంటున్నా రని, అవి సరిగ్గా పనిచేయని పక్షంలో డీలర్ల పాత్ర ఏం ఉంటుందని, లైసెన్సింగ్ విధానం సరిగ్గా లేదని అన్నారు. కంపెనీ నుంచి కాకుండా బయట నుంచి ఎక్కడైనా విత్తనాలు కొనుగోలు చేసి రైతులకు అమ్మితే అప్పుడు డీలర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ బీన, ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యవసాయ అధికారి వి. బాబు రావు, సంబంధిత అధికారులు, తరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్

**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి /జూన్ 14/ అక్షరం న్యూస్/**



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆ శిష్ సాంగ్వన్ రాష్ట్ర గవర్నర్ ప్రెసిడెంట్ ఇం డియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ చేతుల మీదుగా బెస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు ను అందుకున్నారు గతఏడాదికాలంగా ఇం డియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఆయనఅందించిన సేవలను గుర్తించి ఈఅవార్డును అందజేశారు

# చోరీకి పాల్పడిన నిందితుడి అరెస్టు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 14/అక్షరం న్యూస్:**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని ముద్రకోల సత్యం కిరాణా గోదాంలో ఈ నెల11న కిరాణా వస్తువులను దొంగిలించి న భిక్కనూర్ గ్రామానికి చెందిన కోడెనోళ్ళ రాజు తండ్రి లక్ష్మయ్య ను శనివారం అరె స్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎల్లారె డ్డి పట్టణ ఎస్ఐ బి మహేష్ తెలిపారు ఎస్ ఐ తెలిపిన వివరాలప్రకారం బిక్కనూర్ గ్రా మానికి చెందిన కోడెనోళ్ల రాజు ముద్రకోల సత్యంకు చెందినకిరాణాగోదాం షట్టర్ తా ళాలు పగలగొట్టి లోపల ఉన్నకిరాణా వస్తు వులనుదొంగలించారని అన్నారు శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి ఎల్లారెడ్డి పట్టణ కేం ద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించగా అతనిని అదుపులోకి తీసు కొని విచారించగా11వ తేదీ రాత్రి 11:30 సమయంలో గోదాంలోకి ప్రవేశించిరాయితో తాళాలను పగులుగొట్టి కిరానా వస్తువుల ను దొంగలించినట్లు ఒప్పుకున్నట్లు తెలిపా రు ఈ మేరకు నిందితుడి వద్ద దొంగతనా నికి సంబంధించిన వస్తువులను స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు

# రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 14/ అక్షరం న్యూస్ - :**
ఈ నెల 16 సోమవారం జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. సోమవారం నిర్వహించి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడనున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. సోమవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో మరియు వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలను పలకాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అవుతున్నదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు వేదికలకు పెద్ద ఎత్తున రైతులు హాజరవుతారు కాబట్టి, రైతు వేదికల వెలుపల ఏబిసిడి డ్రైవ్ పై అవగాహన కల్పించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక పరిధిలో మునగ సాగు చేపట్టి లబ్ధి చేకూరిన రైతులను ఆహ్వానించి వారి ద్వారా ఇతర రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు కూడా హాజరు కావాలని, దాని ద్వారా వారు మహిళా సమైక్య సభ్యులకు అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ, చేపల పెంపకం తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో దేశం మొత్తం జిల్లా వైపు చూస్తుందని దీనికి సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగస్తులను కలెక్టర్ అభినందించారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే వర్షం నీరు నిలుస్తుందో అక్కడ వెంటనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

# కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్.

**జిల్లా వ్యాప్తంగా 9 బెంచ్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ .**

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 14/ అక్షరం లీగల్ న్యూస్ - :**
క్షణికావేశంలో చేసిన తప్పులను పెద్దమనసుతో క్షమించి రాజీమార్గంలో పయనించాలని సూచించారు. సమాజ సుఖశాంతులకు రాజీమార్గమే ఉత్తమమని న్యాయమూర్తి అన్నారు. కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడడమే లోక్ అదాలత్ ధ్యేయమని స్పష్టం చేశారు. కలహాలు లేని సమాజమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. కుటుంబ కలహాలను విడనాడి తమ యొక్క కేసులను సామరస్యంగ రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం ఆదాతో పాటు ఇరువురు స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతారని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి తెలిపారు. ఇంట్లో భార్యాభర్తలు చిన్న చిన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని కోర్టు మెట్ల వరకు రావద్దని తెలిపారు. కోర్టు కేసుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని అందుకు జాతీయలో లోక్ అదాలత్ మంచి వేదిక అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ తెలిపారు. కక్షిదారులకు మధ్యాహ్నం పులిహోర, మంచినీటి సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. సాయి శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు న్యాయవాదులు పాల్గొన్నారు. మెంబర్లుగ ఎ. పార్వతి, పి. విటల్, జి. రామచంద్రారెడ్డి, ఎన్ ప్రతిభ, వై. యుగంధర్ నాయుడు వ్యవహరించారు.

# లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకున్న కేసులకు శాశ్వత పరిష్కారం....

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి,**

**న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్**

**లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి..**
**న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (అక్షరంన్యూస్)

లోక్ అదాలత్ లో కేసును ఇరుపక్షాలు రాజీ చేసుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుందని, అంతిమ తీర్పుపై ఎటువంటి అప్పీల్ కు అవకాశం వుండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ తెలిపారు.శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జ్ కె. ఉమా దేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. రాజగోపాల్ మాట్లాడుతూలి లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సివిల్, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవాలని, ఎటువంటి రుసుము, సమయం వెచ్చించాల్సిన అవసరం లేదని తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు సత్వర పరిష్కారమే కాకుండా ప్రీ లిటిగేషన్ (భార్య భర్తల కేసులు, డబ్బు సంబంధించిన కేసులు, సివిల్ తగాదాలు) కూడా పరిష్కారం అవుతాయని అన్నారు. చెక్ బౌన్స్ కేసులు చర్చల ద్వారా లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. మోటార్ వాహన ప్రమాద కేసులు, అక్క చెల్లెల్లు, అన్నదమ్ముల కేసులు, భార్య భర్తల మధ్య వివాద కేసులను లోక్ అదాలత్ ద్వారా సెటిల్మెంట్ చేసుకోవాలని అన్నారు. న్యాయ సేవా సంస్థ కోర్టు దగ్గర రెగ్యులర్ గా అందుబాటులో ఉంటుందని, మన దగ్గర స్పెషల్ మీడియేషన్ సెంటర్, శిక్షణ పొందిన మీడియేటర్స్ కూడా ఉన్నారని, వారి సహకారంతో కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు.లోక్ అదాలత్ ద్వారా ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల 500 సివిల్, క్రిమినల్ కేసులను రాజీ చేసామని తెలిపారు. 62 మోటార్ వెహికల్ ప్రమాద కేసులలో రాజీ ద్వారా 2 కోట్ల 80 లక్షల పరిహారం ఇప్పించడం జరిగిందని అన్నారు. లోక్ అదాలత్ లో కక్షిదారులు, భీమా కంపెనీలు కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.న్యాయవాదులు వ్యవస్థలో ఒక భాగమని, వారి సహకారంతో కక్షిదారులకు మంచి తీర్పు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ను కక్షిదారులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూలి ప్రజల హక్కులను కాపాడే పవిత్ర బాధ్యత న్యాయవాదులకు ఉంటుందని అన్నారు. న్యాయవాద సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. లోక్ ఆదాలత్ ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అనవసరంగా ప్రైవేట్ సెటిల్మెంట్స్ చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.



రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన వృద్ధ మహిళ గొడ్ల రత్తమ్మ తరపున న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ కేసు దాఖలు చేయగా సత్వర పరిష్కారం చేసి హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు ద్వారా 11 లక్షల 50 వేల రూపాయలకు అవార్డ్ అందజేశారు. భవాని, వీరభద్రం భార్య భర్తల వివాదానికి సంబంధించిన కేసు రాజీ ద్వారా పరిష్కరించడం జరిగింది.

అనంతరం పాత్రికేయులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కోర్టు పరిధి లోనే కాకుండా సత్తుపల్లి, మధిర కోర్టులలో కూడా జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ సూచనలు, సలహా మేరకు జాతీయ లోక్ అదాలత్ జరుపుకుంటున్నామని అన్నారు. సివిల్ కేసుల పరిష్కారానికి వీటిని వినియోగించుకోవచ్చని అన్నారు. మనకు సమయం ఆదా అవుతుందని అన్నారు. రాజీ చేసుకోవాల్సిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులకు కూడా సెటిల్ చేయడం జరుగుతుందని అన్నారు. లోక్ అదాలత్ వల్ల ప్రజలలో మంచి వాతావరణం ఏర్పడుతుందని, వివాదాలు తగ్గిపోతాయని అన్నారు. ప్రశాంత వాతావరణం ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని, రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కర్రి ఉమాదేవి, దేవినేని రామప్రసాదరావు, వి. శీనయ్య, యం.అర్చన కుమారి, యం. కల్పన, టి.మురళి మోహన్, కే.వి. చంద్ర శేఖర్ రావు, కాసరగడ్డ దీప, బెక్కమ్ రజని, ఏపూరి బిందు ప్రియ, వి.మాధవి, బి. నాగ లక్ష్మి, బార్ అసోసియేషన్ గద్దల దిలిప్ కుమార్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెని న్యాయవాదులు బండారుపల్లి గంగాధర్, పి. సంధ్య రాణి, కొత్తపల్లి రామారావు, స్వర్ణ రాంబాబు, మందడపు శీనివాసరావు, న్యాయ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్‌కి నివాళులర్పించిన బీపీ నాయక్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14/ వైరా (అక్షరంన్యూస్)
ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరిగిన దివంగత వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ సంస్మరణ సభలో కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మదన్ లాల్ ఆశయాలు, అనుభవాలు, మరియు బంజారా గిరిజన సమాజంలో వారి విశిష్ట నాయకత్వాన్ని కొనియాడారు. మదన్ లాల్ నిర్మోహమాటమైన వైఖరి, రాజీపడని స్వభావం, మరియు ఓటమి ఎదురైనా పోరాడే స్ఫూర్తిని యువతీయువకులు స్ఫూర్తిగా తీసుకోవాలని బీపీ నాయక్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలు పార్టీ నాయకులు, లంబాడ హక్కుల పోరాట సమితి సభ్యులు, వీరనారీమణుల ఆశయ సాధన సమితి సభ్యులు, మహిళలు, మదన్ లాల్ అభిమానులు, మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గ ముఖ్యనాయకులతో మంత్రి పొంగులేటి సమావేశం..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 ( అక్షరంన్యూస్)
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 15న ఆదివారం (నేడు) పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం 09.30గంటల నుంచి మధ్యాహ్నం 02.00గంటల వరకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో వేరువేరుగా సమావేశమవుతారని తెలిపారు. కావున ఆయా మండలాలకు చెందిన ముఖ్యులంతా సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశం అనంతరం సాయంత్రం 04.30గంటల నుంచి తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, రాజారం, సోలిపురం, కాకరవాయి గ్రామాల్లో పర్యటించి బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయాలన్నారు.

## అర్ధరాత్రి రోడ్డుకు అడ్డంగా కూలిన మహా వృక్షం

**వృక్షాన్నితొలగించిన పెట్రోలింగ్ పోలీసులు**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 14/అక్షరం న్యూస్:**
ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి ఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధాన రహదారి డిగ్రీ కళాశాల వద్దరోడ్డుకు అడ్డంగా భారీ వృక్షం నేలకొరిగింది దీంతో ఎల్లారెడ్డి కామారెడ్డికి వెళ్లే వాహనాలకు తీ వ్రయం అంతరాయం ఏర్పడింది ఈ విష యాన్ని తెలుసుకున్న నైట్ పెట్రోలింగ్ కార్ సిబ్బంది ఏ ఎస్ ఐ నరేందర్ అనిల్ స్వామి కలిసి ఘటన స్థలానికి చేరుకొని జెసిబి స్థా నికుల సహాయంతో రహదారికి అడ్డంగా ఉ న్న చెట్టును తొలగించి వాహనాల రాకపోక లను పునరుద్ధరించారు వర్షాన్ని లెక్కచేయ కుండా అర్ధరాత్రి నైట్ పెట్రోలింగ్ పోలీసులు చేసిన సాహసాన్ని పోలీస్ ఉన్నతాధికారు లు అభినందించారు

## జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ అప్పీల్ ను పరిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 14 / అక్షరం లీగల్ న్యూస్ - :**
: జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ అప్పీల్ ను శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఇరు వర్గాల కక్షిదారులతో చర్చించి అప్పీల్ ను పరిష్కరించారు. కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ ఏరియా కు చెందిన షేక్ కతీజా బేగం తన భర్త సికింద్రాబాద్ కు చెందిన డిఫెన్స్ కు సంబంధించిన మూడు పోర్టులో ఇంజనీరు షేక్ నజీర్ పై 2014లో డొమెస్టిక్ వాయ్లెన్స్ కేసు దాఖలు చేయగా అట్టి కేసు లో మనోవర్తి ఇవ్వాల్సిందిగా షేక్ నజీర్ ను కోర్టు ఆదేశించింది .షేక్ నజీర్ జిల్లా కోర్టులో అపీలు దాఖలు చేసుకొనగా శనివారం ఇరువర్గాల కక్షిదారులతో చర్చలు జరిపిన అనంతరం ఎస్ . కె.నజీర్ తన భార్య కతీజా బేగం కు ఒక లక్షా యాబది వేల రూపాయలు పూర్తి పరిష్కారం గా కోర్టు లో చెల్లించాడు . షేక్ నజీర్ తరపున అరకల రవికుమార్ , షేక్ ఖతీజ బేగం తరపున బాగ%శీ% మాధవరావు లు న్యాయవాదులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ పట్టుపల్లి నిరంజన్ రావు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసిన ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి. ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (అక్షరంన్యూస్)**
శనివారం రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ని మర్యాదపూర్వం కలిసిన కలెక్టర్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 (అక్షరంన్యూస్)**
శనివారం హైదరాబాద్ ప్రగతి భవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.

## అన్నారుగూడెంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 14 /తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంజూరైన ఇండ్లకు శనివారం శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన రాగం సోమరాజుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుతమ కావడంతో గ్రామంలో తొలిసారిగా శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, గోవిందు సురేష్, చింతల నరేష్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఇల్లు మంజూరు కావడం పట్ల ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుళ్ళ పని చేయాలని పిలుపునిచ్చారు. తొలుత కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609